సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
నేటి దినపత్రిక
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 19, సెప్టెంబర్ 2024 8 పేజీలు




## బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



- ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు
- నామమాత్రంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు
- షాపుల్లో బినామీల దందా.. కానరాని ఫార్మసిస్టు
- రోగుల ప్రాణాలతో చెలగాటం

# మెడికల్ షాపుల మాయాజాలం




**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :** మీకు తల నొస్తోందా..? జ్వరం వస్తోందా? కడుపు నొప్పి.. ఒళ్లు నొప్పులతో భరించలేకుండా ఉన్నారా? నిద్ర పట్టడం లేదా? ఏం భయం లేదు. అనారోగ్య సమస్యలపై డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదు. సమస్య చెపితే చాలు.. మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులు ఎంత మొత్తంలో కావాలన్నా ఇస్తారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో రోజుకు ఎన్ని వేసుకోవాలో ఎన్ని రోజులు వాడాలో కూడా మెడికల్ షాపుల నిర్వాహకులే చెప్పేస్తారు. ఈ విధంగా ముదిగొండ మండలంలో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్న డ్రగ్ ఇన్వెక్టర్లు ఈ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి.

2లో



# కొత్తగూడెం కలెక్టరేట్‌పై ఎసిబి దాడులు

### రూ.1.14 లక్షలతో అడ్డంగా దొరికిన హార్టికల్చర్ అధికారి

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) -** కొత్తగూడెం కలెక్టరేట్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) డిఎస్పి రమేష్ ఆధ్వర్యంలో ఆకస్మికదాడులు నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని హార్టికల్చర్, సెరికల్చర్ విభాగంలో పనిచేస్తున్న జిల్లా అధికారి సూర్యనారాయణను రూ.1.14 లక్షలు లంచం తీసుకుంటుండగా బుధవారం దాడిచేసి పట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ ఉండే కలెక్టరేట్‌లోనే ఎసిబి దాడులు చేయడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశమైంది. అయితే హార్టికల్చర్ విభాగంలో ఇంత పెద్దఎత్తున లంచం తీసుకునే సాహసం చేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎసిబి అధికారులకు పక్కా సమాచారం రావడం వల్లనే కలెక్టరేట్ ప్రాంగణంలోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. డ్రిప్ ఇరిగేషన్‌లో భాగంగా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి పొందేందుకు గాను సదరు బాధితున్ని డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలిసింది.



# రేషన్ బియ్యం పట్టివేత

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):** అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ బుధవారం విశ్వాసనీయమైన సమాచారంతో పట్టుకున్నట్లు తెలిపారు. బేతంపూడి రేషన్ డీలర్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన తొమ్మిది క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కనకాద్రి కొండలను సందర్శించిన ఐటీడీఏ అధికారుల బృందం

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలో ఎంతో ప్రాముఖ్యం పొందిన కనకాద్రి కొండలను భద్రాచలం ఐటిడిఏ అధికారుల బృందం బుధవారం సందర్శించారు. ఇటీవల బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న కనకాద్రి కొండలను బ్యాంబో క్లస్టర్ ను జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ సందర్శించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం అధికారుల బృందం అటవీ ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్లి కనకాద్రి కొండలపై ఉన్న పల్లేరు వీరభద్ర స్వామి టెంపుల్ ను, కాకతీయ రాజులు కట్టిన రాతి గోడలను, కోనేరును, అడవిలో ఉన్న జలపాతాన్ని బృందం సభ్యులు సందర్శించారు. అనంతరం పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయుటకు కావాల్సిన ప్రదేశాలను గుర్తించి నమోదు చేసుకున్నారు. అక్కడి నుంచి బెండలపాడు గ్రామ శివారులో ఉన్న బ్యాంబో క్లస్టర్ ను సందర్శించి.

పర్యాటక కేంద్రానికి అనువైన ప్రదేశం కనకాద్రి కొండలు



2లో

# కనకాద్రి కొండలను సందర్శించిన ఐటీడీఏ అధికారుల బృందం





మొదటి పేజీ తరువాయి

ఎదురు బొంగులతో తయారు చేస్తున్న ఉత్పత్తులను పరిశీలించారు. అనంతం కస్టర్ సభ్యులతో వాటి విధివిధానాలపై చర్చించి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ అభివృద్ధికి సంబంధించిన ఆర్థికపరమైన అంశాలను సభ్యులు వారికి తెలియపరిచారు. సమస్యలు సానుకూలంగా విన్న బృందం సభ్యులు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో డేవిడ్ రాజ్, జెడి హరికృష్ణ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి (డిడిహెచ్) సూర్యనారాయణ, ఐటీడీఏ పీహెచ్ఓ ఉదయ్ కుమార్, బ్యాంబో క్లస్టర్ సభ్యులు వీసం నాగభూషణం, మల్లం కృష్ణయ్య, బొర్రా సురేష్, వర్స శ్రీను, కారం అన్వేష్ , చీదర ప్రసాద్, మల్లం వెంకటేశ్, మంగపతి, తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రమైన బూర్గంపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతా లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఆసుపత్రి ప్రాంతంలో ఐటీసీ సహకారంతో ఏర్పాటు చేసిన పబ్లిక్



టాయిలెట్లను కలెక్టర్ పరిశీలించారు.ఆసు పత్రిలోని శవపరీక్షల గదిని పరిశీలించి అంచనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి లోని ఆక్సిజన్ ప్లాంట్ ను, 30 పడకల గదులను పరిశీలించి రోగులను వారికి అందే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.వైద్యం పొందు తున్న ఓ చిన్నారిని దగ్గరకు తీసుకొని జ్వరం పరిశీలించారు. ఆరోగ్యం గురించి వారి తల్లిని అడిగి తెలుసుకున్నారు. రోగుల టాయిలెట్స్ లను పరిశీలించారు.ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ లోకి వెళ్లి పరిశీలించి,అదేవిధంగా ఆసుపత్రిలోని రోగుల పరీక్షల ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ పరిశీ లించారు. రోగులకు తయారు చేసే వంటలను ఆ గదిని పరిశీలించారు. ఆసుపత్రిలో నాటిన మొక్కలను పెంచడం పై పలు సలహాలు సూచనలు చేశారు. ఈ క్రమంలో గ్రామంలోని గురుకుల పాఠశాలతో పాటు పలు సమస్యల పై అడ్వకేట్ భజన సతీ ష్ వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూ లంగా స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖలకు తెలుపుతానని సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల పిడి బదిలీపై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భజన ప్రసాద్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా ఆయ న స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డి నేట్ ఆసుపత్రుల అధికారి రవిబాబు, బూర్గంపాడు తహసిల్దార్ ముజాహిద్, ఆస్పత్రి సూపరింటెంట్ ముక్తేశ్వరరావు, ఆసుపత్రి డాక్టర్లు అనిత, సబితా రెడ్డి,మౌనిక, ఆస్పత్రి సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల మాయాజాలం

మొదటి పేజీ తరువాయి

ఈ నిబంధనలను ఎవరూ పాటించడం లేదు. జ్వరం, జలుబు, తలనొప్పి, కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒంటినొప్పులు సర్వం మెడికల్ షాపుల్లో అడగ్గానే మందలిస్తున్నారు. అంతేకాకుండా అధిక ధరలకు మందులు విక్రయిస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఈ వ్యాధుల మెడికల్ షాప్ లలో హై డోస్ లో డోస్ అనే రకాలు ఉంటాయి. వ్యాధి తీవ్రత, రోగి వయసు, శరీర తత్వం తదితరాలను బట్టి డాక్టర్లు మెడిసిన్‌ను నిర్ణయిస్తారు. సాధారణంగా మెడికల్ షాపునకు వెళ్లి అడిగితే ఏ రోగానికైనా, ఎన్ని మందులు కావాలన్నా ఇచ్చేస్తున్నారు.జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు పై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు

### సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని చంద్రగొండ మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు అన్నారు. బుధవారం చంద్రుగొండలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు ప్రారంభించారు. మండలంలోని 12 పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ క్రీడల్లో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, క్రీడలు నిర్వహించారు. వాలీబాల్ అండర్ 14 లో రన్నర్స్ గా సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు, విన్నర్స్ మద్దుకూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. వాలీబాల్ అండర్ 17లో రన్నర్స్ చంద్రుగొండ జడ్పీ పాఠశాల విద్యార్థులు, విన్నర్స్ గా మద్దుకూరు జెడ్పీ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఖో ఖో అండర్ 17 లో విన్నర్స్ చంద్రుగొండ జెడ్పీ పాఠశాల విద్యార్థులు, రన్నర్స్ గా మద్దుకూరు జెడ్పీ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ, సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న, మండల స్థాయి క్రీడ పోటీల కన్వీనర్ మధు, సెక్రెటరీ సృజన, పీడీలు లక్ష్మణ్, నరేష్, కైసర్, అనిత, రజిని, ఆఫ్రిస్, కృష్ణ, జయరాం, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రహదారులపై దృష్టి సారించాలి

### మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య ( మేజర్ న్యూస్) –** మండలంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులపై ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే రహదారుల మరమ్మత్తులకు కృషి చేయాలని అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వంలో తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి కోసం వంద కోట్ల రూపాయలను వెచ్చించి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కమిషన్లకు కక్కుర్తి పడి జరగాల్సిన అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం మారితే ఏదో మేలు జరుగుతుందని ఆశపడ్డ ప్రజలకు ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులని పూర్తిగా దెబ్బతిని వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్లయినా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రజా ప్రతినిధిగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే అధికారులు కూడా పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు. తుఫాను సంభవించి రహదారులన్నీ గుంతలు గుంతలుగా ఏర్పడితే పూడ్చటానికి కూడా చర్యలు చేపట్టడం లేదని ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లే స్వేచ్ఛ కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ క్రమంలోనే ప్రజలలో వ్యతిరేకత మొదలైందని రానున్న రోజులలో ప్రజల సమస్యల పరిష్కరించకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ దిశలోనే గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన రహదారులు కనిపించేవని ఈ ప్రభుత్వంలో తెలంగాణలో ఎక్కడ చూసినా గుంతలుగా ఏర్పడిన రహదారులు దర్శనమిస్తున్నాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం తీరు మార్చుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన హితువు పలికారు.

# తాళ్ళమడలో ఘనంగా రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని తాళ్ళమడ గ్రామంలో మండల ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కారం గ్రామ సెక్టార్ స్థాయిలో శ్రీమంతాలు, అన్న ప్రాసన , పోషణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి, సూపర్వైజర్ శ్రీదేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రవీంద్ర, అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోం వర్తకసంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు బ్రహ్మాండంగా అద్భుతమైన రీతిలో భక్తితో జరిగాయి. ఈ క్రమంలో బుధవారం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో సుమారుగా 4000 పైన భక్తులు వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్ మాట్లాడుతూ దైవ కార్యక్రమములో పాల్గొనుట ఆ దేవుని కృప ఉంటేనే జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కూడా దైవ కార్యక్రమంలో పాల్గొన్నచో వారికి దేవుని ఆశీస్సులు లభిస్తాయి వారి కుటుంబం అంతా బాగుంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, సెక్రటరీస్ గూడెపు శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, కంటాల రిత్విక్, టి శ్రీనివాస్ ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, కొప్పరపు వీరబాబు, పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

**హాజరైన ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు**




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )–** పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బుధవారం భద్రాచలం మండల సేవల కమిటీ ద్వారా న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సమత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు అందించటం ద్వారా చిన్నతనం నుంచి చట్టంపై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ఎమ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశం తమ పౌరులకు అనేక చట్టాలను అందించిందని, వీటిపై ప్రతి పౌరుడుకు అవగా హన ఉండాలని ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థా యిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్, బాల కార్మిక నిర్మూలన, పోక్సో, బాల్య వివాహా లు, వినియోగదారుల వ్యవస్థ, మాదకద్రవ్యాలు, లైసెన్సు లేకుం డా వాహనాలు నడపటం వంటి అనేక విషయాలపై ఆయన మాట్లాడారు. ఆయా చట్టాలు ఏమి చెబుతున్నాయి అనే విషయ మై మెజిస్ట్రేట్ అందరికి అర్థమయ్యే రీతిలో వివరించారు. చట్ట వ్యతిరేక కార్యాకలాపాలలో ఉంటే విద్యార్థుల భవిష్యత్తులో ఎటు వంటి ఇబ్బందులు కలిగి అవకాశం ఉందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చైతన్య, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు నాగ అంబేద్కర్, పడిసిరి శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది,ఇతర న్యాయవాదులు,పాఠశాల అధ్యాపకఅధ్యాపకేతరబృందం,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# పార్కల గండి ఆశ్రమ పాఠశాలలో ఎస్‌జిఎఫ్ గేమ్స్ ప్రారంభం..






**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాలలో మండల పరిధి పాఠశాలల స్కూల్ గేమ్ ఫెడరేషన్ గేమ్స్ బుధవారం మండలఅభివృద్ధి అధికారి బి రెడ్డి రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత జెండా ఆవిష్కరణ నిర్వహించి ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ క్రమంలోనే విద్యార్థులు రాబోవు తమ బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలన్నారు. అన్ని రంగాలలో రాణించినప్పుడే విద్యార్థులు విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాది ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్చుతరావు,ఎం ఈ ఓ లక్ష్మి, అంకంపాలెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, గొల్లగూడెం ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ,చీపురు గూడెం ప్రధాన ఉాధ్యాయురాలు సునీత, పార్కలగండి ప్రధాన ఉాధ్యాయులు రవి,మండల వ్యాయమ ఉపాధ్యాయులు, పాఠశాలల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# భద్రాచల రామాలయ అధికారుల ఆరోపణలు నిజం కాదు

**భద్రాద్రి శ్రీ రామ టెంపుల్ ఆఫ్ యు.ఎస్.ఏ ఆలయ ప్రధానాచార్యులు, పద్మనాభచార్యులు**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో భారీగా విరాళాలు సేకరించి యూఎస్ఏ లో ఆలయాన్ని నిర్మిస్తునారని భద్రాద్రి ఆలయం పేరును వాడుకుంటూ విరాళాలు సేకరిస్తున్నారని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అధికారులు తమ పై చేస్తున్న ఆరోపణలలో నిజం లేదని, తాము ఖండిస్తున్నామని భద్రాద్రి శ్రీ రామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ ఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభచార్యులు తెలిపారు. భద్రాచలం ఆలయ అధికారులు తమ పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలని దేశ వ్యాప్తంగా చాలామంది భద్రాద్రి పేరుతో అనేక దుకాణాలు ఆలయాలు, అనేక సంస్థలు ఇప్పటికే నిర్మించి ఉన్నారని అలాగే మేము కూడా మంచి ఉద్దేశంతో ఈ పేరు పెట్టి ఆలయం నిర్మిస్తున్నామని అన్నారు. తమకు ఈ విషయంలో ఎలాంటి దురుద్దేశం లేదని పద్మనాభచార్యులు వెల్లడించారు. తాము ఆలయం నిర్మిస్తున్న నాటి నుంచి భద్రాద్రి ఆలయ అధికారుల అంగీకారంతో పూజలన్నీ ఇక్కడే చేసి విగ్రహాలను తీసుకువెళ్లి అమెరికాలోని అట్లాంటాలో ఆలయంలో ప్రతిష్ఠించామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఏమి అభ్యంతరం చెప్పని ఆలయ అధికారులు ఇప్పుడు ఆలయం పేరును వాడి యూఎస్ఏలో విరాళాలు సేకరిస్తున్నారని ఆరోపించడం సరికాదని పద్మనాభచార్యులు తెలిపారు. ఇప్పటికే ఆలయ అధికారులు భద్రాద్రి పేరు మీద గాని మూలవర్ల ఫోటోలపై గాని పేటెంట్ హక్కులు తీసుకోలేదన్నారు. తామంతా న్యాయబద్ధంగానే ఆలయ నిర్మాణం కోసం కష్టపడి పని చేస్తున్నామని పద్మనాభచార్యులు తెలియజేశారు.


# నెల్లిపాక జడ్పీఎస్ఎస్‌లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్క శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా విద్యార్థులతో స్వచ్ఛత గురించి ప్రచార ర్యాలీలు నిర్వహించి, మానవహారంగా నిల్చోని స్వచ్ఛత, పరిశుభ్రత గురించి నినాదాలు చేస్తూ గ్రామస్థులకు అవగాహన కల్పించడం కల్పించారు అనంతరం విద్యార్థులకు స్వచ్ఛత పరిశుభ్రత మీద వ్యాసరచనలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాకపంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి 30 కుటుంబాలు చేరిక

**పార్టీలోకి ఆహ్వానించినఎమ్మెల్యే పాయం .**



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలో పగిడేరు గ్రామం శాంతినగర్ కి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీనివీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారికీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 1885 లో స్థాపించి నేటివరకు న్యాయం వైపు నిలబడి సమానత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఎల్లప్పుడు కాపాడుతున్నదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతులకు పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినందుకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముత్తినేని సుజాత



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మల్లెల మడుగు పంచాయతీ పరిధిలో మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు కమటం నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామకూరి వెంకన్న, త్రిపురారి చంటి, సిపిఐ పార్టీ నాయకులు జగదీష్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన సూర్యని పరామర్శించినఎమ్మెల్యే పాయం



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)–** మణుగూరు మండలం పగిడేరు గ్రామం శాంతినగర్‌కి చెందిన కుంజా సూర్యం కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం సూర్యాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన పదిరావూరి శ్రీనివాస్ చారి మాతృమూర్తి వెంకట సుబ్బమ్మ దశదిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు కమటం నరేష్, సిపిఐ నాయకులు జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత నరేష్, నెహ్రూ మచ్చ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం డివిజన్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్**



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)-** మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. భద్రాచలం విచ్చేసిన సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భద్రాచలంలో పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసిందని తెలిపారు. భద్రాచలం కూనవరం రోడ్డులో నూతనంగా నిర్మాణ దశలో ఉన్న గోదావరి కట్ట నాణ్యతతో పటిష్టంగా నిర్మించాలని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అలాగే భద్రాచలం నుండి వెంకటాపురం వరకు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వము నుండి నిధులు మంజూరీ చేసిందని, అంతేకాకుండా భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడ నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనలో భాగంగా సీఎం ఇచ్చిన హామీలన్న నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే ధ్యేయముగా ప్రభుత్వము ముందుకు సాగుతుందని, ఈ క్రమంలో భద్రాచలం తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుందని ప్రజలు కోరుకున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వమని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రంథాలయ మాజీ చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి ,టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు ,బలుసు నాగ సతీష్ ,ఎన్ఎస్‌యుఐ ,భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సరేళ్ల వెంకటేష్ పాల్గొన్నారు.

## మిల్క్ పార్లర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని ప్రశాంతినగర్ గ్రామా పంచాయతీలో మహిళా శక్తి స్కీం ద్వారా ఏర్పాటుచేసిన మిల్క్ పార్లర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా




లబ్ధిదారులతో మాట్లాడారు. పార్లర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి స్కీములో భాగంగాబ్యాంక్ లింకేజీ ద్వారా రూ 4 లక్షలు. సిఐఎఫ్ రూ 2 లక్షలు, ఎస్ హెచ్‌జి ద్వారా మొత్తం రూ 6 లక్షల తో నిర్వహకురాలు జయలక్ష్మి షాపును ఏర్పాటు చేయడం జరిగింది. సీజన్ లో ప్రతి రోజు రూ 15 వేలు, సీజన్ కానీ సమయంలో రూ 5వేల పాల వ్యాపారం జరుగుతుందని కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్య చందన, ఏపిడి ఇంచార్జ్ రంగారావు, డిపిఎంఎస్ సునందన్, నాగజ్యోతి, ఏపిఎంఎస్ రాజు, వెంకయ్య, సిసిఎస్ ప్రభావతి, భాస్కర్, రామతిరుపతి, విఓఏఎస్ పాల్గొన్నారు.

## పిడియస్‌యూ 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -** ఈనెల 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్ 50 వసంతాల సభకు విద్యార్థులు తరలి రావాలని పిడియస్‌యూ ఇల్లెందు పట్టణ




అధ్యక్షు, కార్యదర్శిలు బి.సాయి,ఎం.పార్థసారథి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పిడియస్‌యూ 50 వసంతాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి నాయకత్వంలో గుప్పెడు మంది విద్యార్థులతో ఏర్పడిన పిడిఎస్యు జార్జి రెడ్డి అమరత్వం పొందిన తర్వాత జంపాల ప్రసాద్ నేతృత్వంలో రాష్ట్రంలో జార్జి రెడ్డి స్ఫూర్తితో కొనసాగుతున్న ఓకే భావజాలం కలిగిన సంఘాలను ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల విప్లవ విత్తనాలను చల్లి పిడియస్‌యూ సంఘాన్ని విస్తృత పరిచాడని వారు తెలిపారు. నేటి పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలను పిడియస్ యూ నిర్వహించిందని తెలిపారు. సెప్టెంబర్ 30న జరిగే 50 వసంతాల సభను విజయవంతం చేయాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు వంశీ , సంమృతన్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అడ్డంకులతో ఏజెన్సీలో నిలిచిన రహదారుల పనులు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** అటవీ అడ్డంకులు అభివృద్ధికి ఆటంకంగా మారింది. మారుమూల ఏజెన్సీ గ్రామాలకు నిర్మిస్తున్న రహదారులు అటవీ శాఖ అడ్డంకులతో ఏళ్లతరబడి పనులకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీలో ఈ పరిస్థితి నెలకొంది. ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలోని మారుమూల గ్రామాలైన బర్లగూడెం, జంగాలపల్లి, మొట్లగూడెం రహదారికి ఇప్పటికీ మోక్షం లభించలేదు. రెండు దశాబ్దాల క్రితమే మట్టి రోడ్డు నిర్మించినా,ఆ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరైనా పనులు చేపట్టేందుకు సంబంధిత గుత్తేదారు వస్తే అటవీశాఖ అధికారులు ససేమిరా అంటూ పనుల్ని నిలుపుదల చేస్తున్నారు. ఈ ఏడాది కురిసిన వర్షాలకు రహదారి మొత్తం చిద్రమైంది. దీనితో ద్విచక్ర వాహనాలు కూడా తిరగలేని పరిస్థితి ఏర్పడి ఆ ప్రాంత గిరిజనులు తీవ్ర అవస్థలు పడ్డారు. దీనితో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ, స్థానికుల కృషితో సింగరేణి ఓబీ మట్టిని వాహనాలతో తరలించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఒడ్డుగూడెం నుంచి మోట్ల గూడెం వరకు ఉన్న పది కిలోమీటర్ల రహదారికి ఇన్ని ఆటంకాలు రావడంతో గిరిజనులు ఈసడించుకుంటున్నారు. అదే రీతిలో బర్లగూడెం నుంచి కాచనపల్లికి ఉన్న మూడు కిలోమీటర్ల రహదారి పరిస్థితి అదే తీరు. ఇక టేకులపల్లి నుంచి గుండాల మండల కేంద్రానికి వెళ్లే మార్గంలోని పెట్రాంచెలక స్టేజీ నుంచి మర్రిగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణబానికి గత ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టినా అక్కడ కూడా అటవీశాఖ అడ్డుకేఏర్పడింది. దీనితో పెట్రాలచెలక స్టేజీ నుంచి కారేపల్లితండా వరకు, మేకలరామయ్య గుంపు నుంచి మర్రిగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మించడం మానేసి మళ్లీ సింగిల్ రోడ్ పనులనే పూర్తి చేశారు. అవి కూడా మర్రిగూడెం నుంచి రామకిష్టాపురం వరకు మాత్రం అసలు పనులే చేపట్టలేదు. అదేవిధంగా అనిశెట్టిపల్లి నుంచి ఆళ్లపల్లి వరకు కూడా డబుల్ రోడ్డు మంజూరైనా అడ్డంకులు లేక మళ్లీ సింగిల్ రోడ్డు పనులనే చేపడుతున్నారు. అటవీ అడ్డుకులను తొలగించి ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి నోచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రాష్ట్రంలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న మోటర్ కార్మికులు

**కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి**

**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-**తెలంగాణ రాష్ట్రంలో మోటర్ కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆటో క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచెర్ల జమలయ్య, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్‌లు పేర్కొన్నారు. ఈనెల 22, 23 తేదీలలో కొత్తగూడెం లో జరగనున్న రాష్ట్ర ఆటోయూనియన్ మహాసభల ప్రచారజీపు యాత్ర బుధవారం అశ్వారావుపేట చేరుకోగా స్థానిక ఆటోఅడ్డా వద్ద సభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం లో మోటార్ కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉందని అన్నారు. ఉచిత బస్సు తో ఆటో డ్రైవర్స్ ఓనర్స్ పరిస్థితి పెనం మీద నుండి పోయి లో పడిన చందంగా ఉందని ఆవేదన వక్తం చేశారు. ఆటో డ్రైవర్ లు ఓనర్స్ కిస్తీలు కట్టలేక ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి రాష్టంలో నెల కొందని అన్నారు. ఈ రాష్ట్ర మహా సభలలో ఆటో కార్మికుల సమస్యలు పై చర్చ జరుగుతుందని అన్నారు అదే విధంగా కార్మికులకు భద్రత - భరోసా కోసం ప్రభుత్వం కుటుంబానికి రూ.1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



అందించాలని, పెన్షన్ 50 ఏళ్లకు ఇవ్వాలని, అన్ని రకాల టాక్స్ లు రద్దు చెయ్యాలని, హెల్త్ కార్డు లు ఇవ్వాలని, బీమా సౌకర్యం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్‌ల సాధనకై జరుగు ఈ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీమ్, వేర్పుల మల్లికార్జున్, రామకృష్ణ, రాము, పఠాన్ జలాల్, దోమల అనిల్, మున్నా, చెన్నారావు, సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ, అనంతనేని సురేష్, రాయపూడి రాజేష్, ఏళ్లబోయిన కోటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, పవన్ సాయి, నూకవరపు విజయ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఆర్‌టిసి బస్టాండ్‌కు ఆధునిక హంగులు

**మరో రెండు చోట్ల స్థలసేకరణపై దృష్టి : జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఆర్టీసి బస్టాండ్, ప్రాంగణాన్ని అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ సూచనలు చేశారు. బుధవారం ఆయన కొత్తగూడెం ఆర్టీసీ ప్రాంగణాన్ని సందర్శించారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు, వాటి పరిష్కార దిశగా తీసుకునే చర్యలపై ఆర్టీసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో ఉన్న దుకాణ సముదాయాలు, ఆర్టీసి ఆదాయ వనరులుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు సేవలందించేందుకు అతిపెద్ద రవాణా వ్యవస్థ ఆర్టీసి రూపాంతరం చెంది ఉందని దానికి అనుగుణంగానే ప్రతిఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండ్ రూపురేఖలను మార్చేందుకు ముందడుగు పడిందన్నారు. బాంబ్ మోడల్ బస్టాండ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. ఇందుకు కావాల్సిన స్థల సేకరణ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తొలుత కొత్తగూడెం ఆర్టీసి బస్టాండ్‌కు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ఆర్టీసి అధికారులు తనకు వారం రోజుల్లోగా నివేదికలు అందచేయాలని సూచించారు. ఆర్టీసి ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆర్టీసి పారిశుద్య కార్మికులకు డ్రెస్‌కోడ్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టీసి ప్రాంగణంలో వాహనాల నియంత్రణపై కూడా దృష్టి సారించాలన్నారు. బాంబ్ బస్డాండ్‌లో భాగంగా మరో రెండు ప్రదేశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇల్లందు క్రాస్‌రోడ్, హరిత హోటల్‌లు కూడా తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఆయా స్థలాల అనుకూలతను బట్టి నిర్మాణాల గురించి తదుపరి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఆర్టీసి ప్రాంగణం ఆధునాతనంగా మారేందుకు తీసుకునే చర్యలపై ఒక నివేదికను వారం రోజుల్లోగా తనకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి మణిచందన, ఆర్టీసి డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి, ఆర్టీసి అధికారులు పాల్గొన్నారు.

# వరధి బాధిత కుటుంబాలకు రాష్ట్ర కురుమసంఘం భరోసా

**-250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ, -విపత్తు సమయంలో ధైర్యంగా ఉండాలి.ఏగ్గే. మల్లేశం**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

విపత్తు సమయాలలో అందరూ ధైర్యంగా ఉండాలని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఎం ఎల్ సి ఏగ్గే.మల్లేశం వరద బాధితులను చరవాని ద్వారా పలకరించారు.తుఫాన్ ప్రభావం వల్ల ఈ నెల 1వ తేదీన ఖమ్మం పట్టణంలోని బొక్కల గడ్డ,వెంకటేశ్వర కాలనీ,ప్రకాష్ నగర్,ఇతర ప్రాంతాలలో ఇళ్ళు నీటమునిగిన సంగతి అందరికి తెలిసిందే.ఈ నేపథ్యంలోని ఖమ్మం జిల్లా కురుమసంఘం,పట్టణ ప్రతినిధులు విపత్తు వల్ల నష్టపోయిన విషయాన్ని రాష్ట్రధ్యక్షులకు తెలపగ స్పందించిన ఏగ్గే.మల్లేశం కురుమ ఆదేశాల మేరకు 250కుటుంబాల కురుమ సంఘం సభ్యులైన వరద బాధితులకు 9రకాలు సంబంధించిన నిత్యావసర సరుకులను హైదరాబాద్ నుండి తెచ్చిన సరుకులను రాష్ట్ర బృందం చేతుల మీదగా అందించారు.పట్టణంలో ఉన్న కురుమ కుటుంబాల సభ్యులకు బుధవారం ఏర్పాటు చేసిన ఈ నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు. నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు,ట్రస్ట్ చైర్మన్ కొలుపుల.నరసింహులు వరద బాధితులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు.ఒకే సారి వచ్చిన ఇంతటి విపత్తును ఎన్నడూ చూడలేదని వర్షాలవల్ల ఇళ్ళు మునిగి లక్షలలో నష్టపోయిన వారికి రాష్ట్ర సంఘం అండ ఉంతుందని భరోసా కల్పించారు.9 రకాలకు సంబంధించిన నిత్యావసర సరుకుల బియ్యం,పప్పు,బెల్లం,నూనె,ఉల్లిపాయలు,కారం ఇతర సరుకుల కిట్టులను



బాధితులకు అందించారు.మన కుల సభ్యులకు కాక ఇతరుల సహాయం కోసం కూడా రాష్ట్ర సంఘం తరుపున ఎం ఎల్ సి ఏగ్గే.మల్లేశం నేతృత్వంలో,ప్రభుత్వ విప్ ఆలేరు.ఎం ఎల్ ఏ బీర్ల.ఐలయ్య మరి కొందరు ముఖ్యమంత్రి రేవంత్.రెడ్డిని కలిసి 10లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వానికి అందించినట్లు వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చిట్టె.శైలేంద్ర,గువ్వల.శ్రీనివాసరావు, కొంగళ్ల. బుచ్చయ్య ,జిల్లా అధ్యక్షకార్యదర్శులు చిన్నం.మల్లేశం కురుమ,పగడాల. మధు, పెద్దలు గోరిగె.నాగులు,ఖమ్మం నగర్ అధ్యక్షకార్యదర్శి దేవర. వెంకన్న, మాలిగె. గౌరీ శంకర్,దయ్యాలు.రామ మల్లేశం, నాగేశ్వరావు ,రేగు.ఉ పేందర్, చింతం.సైదులు,మోటే.కుమార్,కాటం.కోమరయ్య,జట్టే.కృష్ణయ్య,కాటం. యాదయ్య,మరాటి.యాదయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# "మండలాధికారులు చే ఆశ మిత్ర "కొండయ్య సన్మానం

మధిర, సూర్య మేజర్ న్యూస్:

ప్రముఖ సంఘ సేవకుడు బహు ముఖకళాకారుడు మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య కు స్థానిక ఎంపీడీఓ కార్యలయం లో బుధవారం మండలాధికారులు ఎంపీడీఓ బి వెంకటేశ్వర్లు ఈఓ పి&ఆర్డీ టీ.శాస్త్రి తహసీల్దార్ రాళ్ళబండి రాంబాబు, ఎంఈఓ ప్రభాకర్, పీహెచ్ సి వైద్యులు డా.పృథ్వి రాజ్ నాయక్ చేతులు మీద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు వైద్యఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తూ మరో వైపు తీరిక సమయల్లో వివిధ సమాజిక సేవలు చేస్తూ ఇటీవల ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఏర్పాటు చేసిన నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య శాఖ తరుపున తన వంతు గా దాదాపు 200కుటుంబం లుకు వివిధ దాతలు ద్వారా బట్టలు, స్టీలు సామానులు బియ్యం సేకరించి ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం స్థానిక ఎంపీడీఓ కార్యలయంలో అందజేయడం, ప్రభుత్వపథకాలు పై తన వంతుగా కళాజాత లు నిర్వహించటం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ కొండయ్య



లాగా ప్రజాహితం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కొండయ్య మాట్లాడుతూ నాసేవలు గుర్తించి మండలం అధికారులు నాకు ఘారా సన్మానం చేయటం మధిర నియోజకవర్గ పాత్రికేయ మిత్రులు (ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు )ప్రోత్సహాం మరువ లేనిదని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో పీహెచ్ సి మాటూరుపేట, దెందుకూరు ఆరోగ్య సిబ్బంది సూపర్వైజర్ హెల్త్ విజిటర్ నిర్మలా జ్యోతి, హెల్త్ సూపర్ వైజర్ సుబ్బలక్ష్మి ,సతీష్ జిపి సెక్రటరీలు ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీఓ కార్య లయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**-గ్రామ పంచాయతీ ఎన్నికల ఎలక్టోరోల్ ప్రచురణ షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, -ఈ నెల 28న గ్రామ పంచాయతీల ఫోటో ఎలక్టోరోల్ రోల్స్ తుది పబ్లికేషన్**

ఖమ్మం, (సూర్య బ్యూరో):

గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఒక కుటుంబంలోని సభ్యులందరికి ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం

కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికల నేపథ్యంలో, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎంపిడివో లకు లిఖితపూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న

అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పన పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిపివో ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బుర్ర ఉపేంద్ర, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు ఎన్. వీరబాబు, ఎస్. నవీన్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, సీపీఐ పార్టీ ప్రతినిధి తాటి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) ఆవుల అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**:- మున్సిపల్ కమిషనర్ వేణు**



వైరాసూర్యమేజర్ న్యూస్:- వైరా మున్సిపాలిటీలో పర్యావరణాన్ని పరిరక్షించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వేణు కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ర్యాలీ చేపట్టారు స్వచ్ఛభారత్ ను ప్రతి ఒక్కరూ పాటించాలని మున్సిపల్ అధికారులు సిబ్బంది చే కమిషనర్ వేణు ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు పర్యావరణాన్ని పరిరక్షించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు స్వచ్ఛభారత్ ద్వారా గాంధీజీ కన్న కలలను నిజం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవ చేయాలని కోరారు నిరంతరం పట్టణ ప్రజలు పర్యావరణాన్ని పరిరక్షించి వాయు కాలుష్యాన్ని నివారించాలని కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది స్వచ్ఛభారత్ ను విజయవంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ నిలిపి వేత

కల్లూరు సూర్య మేజర్ న్యూస్



సెప్టెంబర్ 19 : మండల పరిధి పెద్దకోరుకొండి విద్యుత్ సబ్‌స్టేషన్ నందు బుదవారం చెన్నూరు, రావికంపాడు ,లింగాల, యర్రబోయి నపల్లి, పెద్దకోరుకొండి గ్రామాలలో ఫైదర్లో మరమ్మత్తులు కారణంగా విద్యుత్ ను ఉదయం 8 గంట లనుండి మధ్యాన్నం 12 గంటల వరకు నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ పెద్దకోరుకొండి వారు తెలిపారు. ఇందుకుగాను ప్రతీ ఒక్కరూ విద్యుత్ అధికారులకు సంప్రదించ వలసిందిగా వారు కోరారు.

# మానవత్వం చాటుకున్నా తోటకూర



కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 18 : మండల పరిధి తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మట్టా ధంపతుల ప్రధాన అను చరులు తోటకూర శేషగిరిరావు ఇటీవల కురిసిన అకాల బారీ వర్షాల వల్ల ఖమ్మం లో గల మున్నేరు వరద బాధితులకు 5 క్వింటాళ్ల బియ్యాన్ని ఆయన కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ దేవి ప్రభాకర్ చౌదరి కి కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి లో అందజేశారు. దయానంద్.అందులో బాగంగా శేషగిరిరావు ను మట్టా దంపతులు, ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ దేవి చౌదరి దంపతులు అభినందించారు.అనంతరం తోటకూర మాట్లాడుతూ, వరద బాధితులకు బియ్యాన్ని ఇవ్వడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాగం ప్రభాకర్ చౌదరి మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాద్, రామిసెట్టి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పాల్గొన్నారు.

# వరదలను ఎదుర్కొనేందుకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-1077 ను శాశ్వత టోల్ ఫ్రీ నంబర్‌గా ఏర్పాటు**

**-విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు సైరెన్ ఏర్పాటు**

**-సాధారణ పౌరులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై శిక్షణ అందించి వాలంటీర్లను సిద్ధం చేయాలి**

**-ఖమ్మం నగరంలో ఉన్న కాల్వలను బలోపేతం చేయాలి**

**-మున్నేరు వరద ప్రభావిత ప్రాంతం కరుణగిరిలో పర్యటించి సెయింట్ జోసెఫ్ మేజర్ సెమినార్ చర్చ్ హాల్ లో ఇటీవల వచ్చిన వరదపై సంబంధిత యాజమాన్యం తో చర్చించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

భవిష్యత్తులో వచ్చే భారీ వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మనమంతా పకడ్బందీగా సన్నద్ధం కావాలని, వరదల సమయంలో పాటించాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని మున్నేరు నది వరద ప్రభావిత ప్రాంతమైన కరుణగిరిలో పర్యటించి సెయింట్ జోసఫ్ మేజర్ సెమినార్ చర్చ్ హాల్ లో చర్చ్ క్రిస్టియన్ సంబంధిత యాజమాన్యం, అధికారులతో కలిసి ఇటీవల వచ్చిన వరద వల్ల కలిగిన నష్టాలు, భవిష్యత్తులో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు. కరుణామయ అనాధ ఆశ్రమం,అంధుల, మూగవారికి సంబంధించిన జ్యోతి నివాస్ స్కూల్ ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు ఉన్న పరిస్థితి, నీరు ఏ స్థాయి వరకు వచ్చింది, ప్రాణ సంరక్షణకు తీసుకున్న చర్యలు, గతంలో ఈ స్థాయి వరదలు ఎప్పుడైనా వచ్చాయా, భవిష్యత్తులో వచ్చే వరదల వల్ల కలిగే నష్టాల నివారణ, వరద సన్నద్ధతకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గంటల వ్యవధిలో కుంభవృష్టి వర్షం పడటం, పరివాహక ప్రాంతాల్లో ఉన్న చెరువులు, ప్రాజెక్టులు అప్పటికే నిండుకుండలా తయారు కావడం, పై నుంచి పెద్ద ఎత్తున వరద రావడం, లకారం చెరువు నిండి ప్రవహించడం మొదలగు కారణాల వల్ల మున్నెరు నదికి గతంలో ఎన్నడూ లేనంతగా భారీగా వరదలు వచ్చాయని, దాదాపు 40 అడుగుల మేర నీటి ప్రవాహం ఉందని, మొదటి అంతస్థు వరకు నీళ్ళు వచ్చాయని తెలిపారు. ఖమ్మం నగరంలో వచ్చిన భారీ వరదల నేపథ్యంలో అందుబాటులో ఉన్న బృందాలు, సిబ్బందితో ప్రజల ప్రాణాలు రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని, వరద సహాయక చర్యలను సైతం వీలైనంత మేర సమర్థవంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వరదలు వచ్చినప్పుడు పాటించాల్సిన పద్ధతులపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ రూపొందించుకొని దానిని కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. కరుణామయ ప్రాంతం పరిసరాలలో వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు సైరెన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వస్తే ఎత్తైన ప్రాంతాలు ఏవి, ఏ భవనంలోకి వెళ్ళాలి, ఇక్కడ ఉన్న అంధుల పాఠశాల విద్యార్థుల తరలింపు బాధ్యత ఎవరు తీసుకోవాలి మొదలగు అంశాలకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వరదలు వంటి విపత్కర సమయంలో వినియోగించేందుకు వీలుగా శాశ్వతంగా 1077 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆసక్తిగల సాధారణ పౌరులను ఎంపిక చేసుకుని విపత్కర సమయంలో ప్రజల ప్రాణాలు రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవసరమైన శిక్షణ అందజేసి వాలంటీర్లను సిద్ధం చేసేందుకు గల అవకాశాలను పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు.వరదల సమయంలో ప్రజలను రక్షించేందుకు వీలుగా అవసరమైన సామాగ్రి, ఇతర బృందాలను ప్రభుత్వం తరపున సన్నద్ధం చేసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నగర వ్యాప్తంగా ఉన్న కాల్వలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా కొంత మేర వరద ప్రభావం తగ్గే అవకాశం ఉంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు త్వరగా కోలుకునే దిశగా అవసరమైన అన్ని రకాల సహాయ చర్యలను ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. వరదల వల్ల విద్యా సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి సంబంధించిన సర్టిఫికెట్లు త్వరగా అందించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రభుత్వం అందించే స్వశక్తి రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, ముద్రా రుణాలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన రుణాలు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అందజేసి ఆర్థికంగా స్థిరపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ వరద ప్రభావిత ప్రాంతాలైన కరుణామయ అనాధ ఆశ్రమం, జ్యోతి నివాస్ స్కూల్ ను పరిశీలించారు. వరదలు వచ్చినప్పుడు ఆశ్రమంలో పిల్లలను ఎలా తరలించారు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, చర్చి రెక్టార్ జయరాజు, ఫైనాన్సు సుధాకర్, సోషల్ సర్వీస్ ప్రతినిధి సురేష్, కార్యదర్శి విజయ్ రీసెర్చర్ చార్లెస్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలు.. సింగరేణి గ్రామంలో అదనపు విద్యుత్ పోల్స్..



**సింగరేణి సూర్య మేజర్**


సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 18)వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సింగరేణి మండల పర్యటనలో ఉండగా సింగరేణి గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న భారత్ నగర్ కాలనీలో పర్యటించిన సమయంలో మేదరి వీరప్రతాప్ (టోనీ)భారత్ నగర్ లో కొన్ని సమస్యలపై ఎంఎల్ఏని విన్నవించగా అత్యవసరమైన కరెంట్ పోల్స్ ను మంచి నీటి వ్యవస్థ వర్ష బీభత్సానికి దెబ్బతిన్న పూరిఇండ్లను చూపించడం జరిగిందని,ఎంఎల్ఏ వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజులని ఎండీ హనీఫ్ని అడ్డగోడ ఐలయ్యని షేక్ మజీద్ పాషా (షేరు) వివిధ శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.బుధవారం సబ్స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ తో సింగరేణి గ్రామపంచాయితీలో ప్రధాన సమస్యలో కరెంట్ స్తంబాలు.ఆలాంటి సమస్యలను దగ్గర ఉండి వీర ప్రతాప్ చూపించుకుంటు,కరెంట్ స్తంబాలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచి సమస్యకు పరిష్కారం చూపించాలని ఈ కార్యక్రమంలో ఎస్ కె అనీష్ ,మజీద్ పాషా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ పకడ్బందీగా చేపట్టాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**-పోషక లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

**-అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**






**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంక్షేమ శాఖ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, మహిళా, శ్రీ సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ పథకాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న ఆహార పదార్థాలు, పోషకాహార లోపం, అతి తీవ్ర పోషకాహార లోపం గల పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పోషకాహార లోపం పిల్లలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చేయవలసిన ప్రక్రియ గురించి సూపర్వైజర్లకు సూచనలు చేశారు. ప్రతి సూపర్వైజర్ ప్రతి నెల 20 అంగన్వాడీ కేంద్రాలు సందర్శించాలని, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్ కు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేయాలని, అక్కడ జరిగే కార్యక్రమాల ఫోటోలు గ్రూపులో పోస్ట్ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.సమీక్ష సమావేశాలు ప్రతి నెల మొదటి వారంలోనూ చివరి వారంలోనూ నిర్వహిస్తామని, ఇట్టి సమావేశాలకు పోషకాహారం లోపంతో ఉన్న పిల్లల పూర్తి నివేదిక, పోషకాహార లోపానికి కారణాల పూర్తి సమాచారంతో సమావేశాలకు హాజర అవ్వాలని సూపర్వైజర్లకు, సిడిపిఓలకు అదనపు కలెక్టర్ సూచించారు.బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన కు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు చేపట్టనున్నట్లు, అంగన్వాడీ కేంద్ర ఆయా, టీచర్లు అంగన్వాడీ కేంద్ర పని గంటలు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కేంద్రంలో వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న అంగన్వాడీ కేంద్రాల నష్టం పై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపీవోలు, ఏసీడీపీవోలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు చందన, తదితరులు పాల్గొన్నారు.

# మామిళ్ళగూడెం గణేష్ నిమజ్జనానికి అమెరికా నుండి ఆర్థిక సహాయం



ఖమ్మం ,సూర్య మేజర్ న్యూస్..

గణేష్ నవరాత్రులు మహోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా 45 వ డివిజన్ లో పెద్దాయన రామప్ప ఇంటి వద్ద గత తొమ్మిది రోజులుగా నవరాత్రులు మహోత్సవం అంగరంగవైభవంగా జరుపబడి ఆదివారం నాడు కోలాటంతో, ఆట పాటలతో, మేళతాళాలు తో వేషధారణ ,బాణాసంచా లతో గణేష్ నిమజ్జనం జరిగింది. ఈ కార్యక్రమంకు గాను పెద్దాయన రామప్ప చిన్న కుమారుడైన ఉప్పు మమత -శ్రీనివాసరావు పుణ్య దంపతులు 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ,శ్రీనివాసరావు దంపతులు, కుమార్తె లైన శ్రద్ధ, సంపద లకు స్వామి వారి ఆశీర్వాదంతో పాటు కరుణ కటాక్షాలు కురిపిస్తూ... వారికి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కమిటీ వారు స్వామివారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా వారి తండ్రి అయిన రామప్ప ని కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు.

# చిన్నారుల సహాయ స్ఫూర్తి ప్రశంసనీయం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో సమతా సూపర్ జెమ్స్ స్కూల్ విద్యార్థులు సేకరించిన 35 వేల విరాళం అందజేత**

**-చిన్నతనం నుంచే పిల్లలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి**

**-స్కూల్ విద్యార్థుల నుంచి 35 వేల రూపాయల విరాళాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, (సూర్య బ్యూరో):

చిన్నతనం నుంచి ఇతరులకు సహాయం చేయాలనే మంచి హృదయంతో ఖమ్మం వరద బాధితుల కోసం చిన్నారులు చూపించిన సహాయ స్ఫూర్తి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు.వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో కొణిజెర్లకు చెందిన సమతా సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సేకరించిన 35 వేల రూపాయల విరాళాన్ని చెక్ రూపంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించిన విద్యార్థుల సహృదయాలను ప్రశంసించారు.వరద బాధితులకు మనం అందించే సహాయం డబ్బు, వస్తువు రూపంలో వారికి సహాయ పడటమే కాకుండా విపత్కర సమయంలో సమాజంలోని ప్రజలంతా కలిసి మనకు సహాయం చేస్తున్నారనే ఆత్మస్థైర్యం బాధితుల్లో పెరుగుతుందని, వరద బాధితుల సహాయార్థంపై స్కూల్ విద్యార్థులు ఆలోచించడం మంచి విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు.చిన్నతనం నుంచే సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ, పిల్లలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినందించారు. ఇతరులకు సహాయం చేయాలనే ఉద్దేశం చిన్నప్పటి నుంచే పిల్లలలో మనం నాటాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొణతం ఉమాశంకర్, ఉపాధ్యాయులు కంచేటి స్రవంతి, సంజాల సాయి, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లోని గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్





ఖమ్మం, సూర్య బ్యూరో

గణపతి నవరాత్రుల ఉత్సవాల ఆనంతరం పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లోని గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పాల్గొని ప్రారంభించారు. ఫ్యామిలీ క్వార్టర్స్ లో ఊరేగింపు చేశారు. పోలీస్ కుటుంబాలతో పాటు శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు, ట్రైనీ కానిస్టేబుళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆనంతరం ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, నాగేశ్వరరావు, సాంబశివరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



సూర్య (మేజర్ న్యూస్):

ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆర్. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ. 7,99,895/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను అదేవిధంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ మరణించిన కానిస్టేబుల్ టి. బాబు కుటుంబ సభ్యులకు రూ, 7,54,301/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# "మైన్" డైమండ్ షో

**-నేటి నుంచి సెప్టెంబర్ 23 వరకు**

**-ఖమ్మం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ఖమ్మం షోరూంలో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభిం చింది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ ఖమ్మం షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథులుగా డాక్టర్ రాధిక, కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, రజిత తులసిలచే, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఖమ్మం షోరూంలో 18 సెప్టెంబర్ నుండి 23 సెప్టెంబర్ 2024 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ విష్ణు. ఎం తెలియజేశారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చునని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందన్నారు.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల 100 శాతం విలువ నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన ఎచ్.యు.ఐ.డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐ .జీ. ఐ,జీ. ఐ ఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందన్నారు.

**-మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గురించి:**

విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ప్లాగ్‌షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, నేడు 350కి పైగా షోరూములు, 14 హోల్ సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుంది.

# ఇంటింటా సర్వేలో జాప్యం చేసే బిఎల్వోలపై చర్యలు

## -తహశీల్దార్ జాదవ్ మానిక్ రావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఓటర్ల జాబితా పై జరుగు తున్న ఇంటింటా సర్వే లో నిర్లక్ష్యం చేసే బీఎల్ వో లపై చర్యలు తీసుకుం టామని నేలకొండపల్లి తహశీల్దార్ జాదవ్ మానిక్ రావు అన్నారు.మండలం లోని కోనాయిగూడెంలో జరుగుతున్న ఇంటింటా సర్వే ను బుధవారం పరిశీలించారు.బీఎల్ వో కు పలు సూచనలు,సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలం లో పలు పంచాయతీలలో ఇంటింటా సర్వేలో చాలా వరకు వెనకబడి ఉన్నారని అన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. నూరు శాతం పక్కాగా ఇంటింటా సర్వే ను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్నికల సంఘం విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. సకాలంలో వారు విధులను పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటికైనా సర్వేలో వెనకంజలో ఉన్న బీఎల్ వో లు వెంటనే పని పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో

## -విద్యార్థుల హాజరు శాతంను పెంచండి

## -స్వయంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసిన డీఈవో

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థుల హాజరు శాతం ను ప్రభుత్వ పాఠశాలలో పెంచాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అన్నారు. మండలం లోని పైనంపల్లి, చెరువుమాధారం, రాజారాంపేట ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు.పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామార్థ్యం ను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలకు రాని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేశారు.అదే విధంగా వినాయక మండపాల వద్ద నృత్యాలు చేస్తున్న విద్యార్థులను కలిసి స్వయంగా పాఠశాలకు తీసుకొచ్చారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బడి కి సక్రమంగా రాని విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.అవసరమైతే.ఉపాద్యాయులు వారి ఇళ్ళకు వెళ్లి తలిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చూడాలని సూచించారు. మధ్యాహ్నం భోజనంలో రాజు పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు బోధన అర్థమయ్యే రీతిలో బోధించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి చలపతిరావు, సీఆర్పీలు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి చేసిన వరద బాధితులు..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని ఈనెల మొదటి వారంలో భారీ వర్షాలకు పాలేరు జలాశయానికి భారీగా వరదరావడంతో నాయకన్ గూడెం గ్రామంలో వందల సంఖ్యలో ఇండ్లు నీటి మునిగాయి. దీంతో ఇండ్లలోని నిత్యవసర వస్తువులతో పాటు ఎలక్ట్రానిక్స్ వస్తువులు కూడా నీటి పాలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం వరదల్లో మునిగిన ఇండ్లకు వారికి ఆర్థిక సహాయంగా రూ 16,500 ఆర్థిక సహాయం అందించింది. నాయక గూడెం గ్రామంలో అర్హులకు నష్టపరిహారం అందలేదని, గ్రామంలో అనార్హులైన కొద్దిమందికి నష్ట పరిహారం వచ్చినదని,నిజమైన అర్హులకు మాత్రం నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ... బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి తాసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ డి.కరుణ శ్రీ కి వరద బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ..నాయకన్ గూడెం గ్రామానికి అధికారులను పంపి సర్వే చేయించి అర్హులైన ప్రతివారికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ... గ్రామంలో ఇంకా సుమారు అర్హులైన సుమారు 25 కుటుంబాలకు వరద సహాయం అందలేదని వెంటనే అధికారులు స్పందించి తక్షణమే ఎంక్వయిరీ చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కర్ణబాబు, సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జగన్మోహన్ రెడ్డి, సింగం కృష్ణంరాజు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలి

## -నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలి

## -జూలై 2023 నుండి పి ఆర్ సి వర్తింపచేయాలి

## -సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## -టిఎస్ యుటిఎఫ్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగులో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని , జూలై-2023 నుండి తెలంగాణ రెండవ పిఆర్సి ని అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలలను బుధవారం సందర్శించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతన ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినదని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని తెలియజేసిందని కావున మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ కు బదులుగా యుపిఎస్ తీసుకురావటం మసిపూసి మారేడు కాయ చేయడమేనని సిపిఎస్ అంతమయ్యే వరకు యుటిఎఫ్ పోరాడుతుందని , ఓపిఎస్ కొరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. పెండింగ్లో ఉన్న ఇతర సమస్యలన్నింటినీ వేగంగా పరిష్కరించాలని, విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి, విద్యారంగంలో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యుటియఫ్ నాయకులు మండవ. నర్సయ్య సుభాషిణి, యస్.యస్.రాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వెంకట రెడ్డి జ్ఞాపకార్థం స్పోర్ట్స్ యూనిఫామ్..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

తుప్పతి.వెంకట రెడ్డి జ్ఞాపకార్థం స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ కు సంబంధించిన యూనిపామ్ లను బిజెపి పార్టీ మండలాధ్యక్షులు తుప్పతి.మల్లిఖార్జున్ చేతుల మీదగా యూనిపామ్స్ లను విద్యార్థులకు అందించారు. మండలంలోని తనికెళ్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మల్లిఖార్జున్ సోదరుడు గత కొంత కాలం క్రితం మృతి చెందడంతో ఆయన పెరుమీదగా పలు సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నాదుకు పాఠశాల ఉపాధ్యాయులు మల్లిఖార్జున్ ని అభినందించారు.పిడి శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు సమ్మయ్య సేవలు చిరస్మరణీయం

## - టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

## -సమ్మయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**ఖమ్మం ,సూర్య బ్యూరో సెప్టెంబర్ 18:**





జర్నలిస్టు అబ్బుగోని సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని, జర్నలిస్టుల సంక్షేమ కోసం తన వంతు బాధ్యతగా పని చేశారని, సమ్మయ్య చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. వార్త స్టాప్ రిపోర్టర్ అబ్బు గోని సమ్మయ్య (48) అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. ఖమ్మం ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంటి వద్ద జరిగిన పెద్దకర్మ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు వార్త రీజినల్ మేనేజర్ జె. వెంకటరత్నం సూచన మేరకు ఖమ్మం వార్త బ్యూరో ఆకుతోట ఆదినారాయణ సారధ్యం లో పలువురు జర్నలిస్టులు కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించి సమ్మయ్య చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ , వార్త ప్రత్యేక ప్రతినిధి మోహినిద్దీన్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, జర్నలిస్టులు టీఎస్ చక్రవర్తి, కొర కొప్పుల రాంబాబు, పిన్ని సత్యనారాయణ, కమతం శ్రీను, సాయిరాం, జీవన్ రెడ్డి, పులి శ్రీను, దిశ ఉపేందర్, మూర్తి, మురళి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడ సామాగ్రి అందజేత

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని మేనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లక్కిరెడ్డి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు ఎన్నారై లక్కిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు సుమారు 15వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను, క్రీడా సామాగ్రిని అందజేశారు. విద్యా వాలంటీర్ గా పని చేస్తున్న కటారపు వెంకటేశ్వర్లు కు ఆర్థిక సహాయం గా నిడమానూరు సత్యనారాయణ 10,000 రూపాయలను .మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి,సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ షేక్ జానీ పాషా, ముక్కర సందీప్ రెడ్డి, మారపోగు జమలయ్య, షేక్ ఇస్మాయిల్,ఉపాధ్యాయలు నాగభూషణ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపులో భాగంగా తొండలగోపారం ,మడుపల్లిగ్రామాలలో ఊట్ల సాంబయ్య, యలమద్ది వెంకయ్య, నల్లమల గిరిప్రసాద్ స్థూపాల వద్ద పార్టీ పతాకాలను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు .ఈకార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లాసమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు పంగా శేషగిరి, చెరుకూరి వెంకటేశ్వరరావు, అన్నవరపు సత్యనారాయణ, సిరివేరు శ్రీను, చెన్నూరు రామారావు, జల్లా భ్రమ్మం, రంగు నాగకృష్ణ, వెన్నవల్లి అప్పారావు, బుల్లిరావు, చింతపట్ల కృష్ణ, గోపి,ఎల్లమద్ది వెంకయ్య గారి కుమారుడు రాము పాల్గొన్నారు.

# వైరా మండల హెచ్ఎం ల గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షునిగా

## -జి మాధవరావు ఎన్నిక ఏకగ్రీవం



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

తెలంగాణ రాష్ట్ర గేజి టెడ్ ప్రధానోపాధ్యాయుల శాఖ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం వైరా మండల శాఖ ఎన్నికలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జిల్లా అధ్యక్షులు రాయల వీరస్వామి. ప్రధాన కార్యదర్శి బుగ్గినేని నాగేశ్వరరావు. పరిశీలకులు కె మార్క్ శ్రీ ప్రభాకర్ సమక్షంలో నిర్వహించబడినవి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా జి మాధవరావు హెచ్ఎం. జి హెచ్ ఎస్ వైరా. ప్రధాన కార్యదర్శిగా విజయబాబు. హెచ్ఎం. జడ్పీ హెచ్ఎస్ఎస్ గొల్లపూడి. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆర్ వీరస్వామి 2022, వేసవిలో పనిచేసిన కాలానికి ఈ ఎల్ నిల్వ చేయాలని ప్రధాన ఉపాధ్యాయులు దీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు. జడ్పీ హెచ్ఎస్ గరికపాడు హెచ్ఎం సత్యనారాయణ జడ్పీహెచ్ఎస్ గన్న వరం మల్లేశ్వరి. జడ్.పి.హెచ్.ఎస్ కనకగిరి సిరిపురం హెచ్ఎం సూర్య కుమారి. జడ్.పి.హెచ్.ఎస్ పాలడుగు హెచ్ఎం చావా శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు పాలేరు రిజర్వాయర్ కింది భాగంలో పడిన గండిని వెంటనే పూర్తి చేసి ఖమ్మం జిల్లా ఆయకట్టు పరిధిలో రెండు లక్షల ఎకరాల పంటలు కాపాడాలి......

## -తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

సాగర్ ఎడమ కాలవ పాలేరు రిజర్వాయర్ క్రింది భాగంలో పడిన భారీ గండిని యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసి ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో రెండు లక్షల ఎకరాల పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ రైతు సంఘం బృందం సాగర్ ఎడమ కాలువ గండి మరమ్మతులను పరిశీలించింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆగస్టు 31 సెప్టెంబర్ 1 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడి 18 రోజులలో అవుతున్న గండ్లు పూడ్చకపోవడంతో ఖమ్మం జిల్లాలో రెండు లక్షల ఎకరాల ఆయకట్టు పంటలు తీవ్ర ఎండల నేపథ్యంలో సాగునీరు లభించక ఎండిపోయే దశకు వచ్చాయని కొన్ని మండలాల్లో వరి పంట పొట్ట దశలో ఉందని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని లేకపోతే అతి భారీ వర్షాలు నష్టం కంటే ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోయి భారీ నష్టం జరిగే అవకాశం ఉందని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వ్యక్తిగత



బాధ్యత తీసుకొని సాగర్ గండ్లు పూడ్చే పనులు పూర్తి చేయాలని ఆగస్టు 15 ముఖ్యమంత్రి ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు నీళ్ళు సాగర ఎడమ కాలుకి విడుదల చేసి మధిర సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు సహాయ కార్యదర్శి బిక్కసాని గంగాధర్ చింత నిప్పు చలపతిరావు సిపిఎం మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి తోటకూర వీరబాబు నున్నా లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఇలా ప్రయాణం ఎలా?

## -ఇబ్బంది పడుతున్న వాహనదారులు
## -వెంటనే మరమ్మతులు చేపట్టాలని మొర
## -మరోసారి వరదలు వస్తే రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యే అవకాశం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

భారీ వర్షాల కారణంగా కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామాల గుండా, తిరుమలాయ పాలెం మండలం నుండి కూసుమంచి, పలు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరద ఉధృతి కారణంగా రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా కోతకు గురయ్యాయి. దీంతో ఆ రహదారుల వెంట వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుంది.రోడ్డు పూర్తిస్థాయిలో కోతకు గురికావడం, ధ్వంసమైనప్పటికీ సంబంధిత ఆర్అండ్బీ అధికారులు తాత్కాలికంగా మోరం పోయడం ద్వారా, ఈ దారి గుండా వెళుతున్న వాహనాలు, దిగబడుతున్నాయి, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇ బ్బందులకు గురి అవు తున్నారు. దీంతో ప్రజ లు



ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారులతోపాటు వరద కారణంగా రోడ్లు దెబ్బతి న్నప్పటికీ మరమ్మతుల విషయ ంలో అధికా రులు నిర్లక్ష్యం వహించవద్దని ప్రజలు డి మాండ్ చేస్తున్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలిగించా లని కోరుతున్నారు., ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు గుగ్గి ల్ల అశోక్, గంటా కృష్ణ, పోలే పొంగు వెంకటేశ్వర్లు , గద్దల మధు , గడ్డం వీరభద్రం , వెన్ను నర్సయ్య, వెన్ను కమలమ్మ, ఇంటూరి వెంకటేశ్వర్లు, సిరిగద్ద వెంకటేశ్వర్లు, సిరిగద్దే ముత్తయ్య, రామగిరి హార్జున,ఈ మండలలోని ప్రజలు కోరుకుంటున్నారు..

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాలు

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**



మండల కేంద్రంలో బాణాపురం గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు పంద్రకొల రాంబాబు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో బాణాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర గొప్పదని, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించి పోరాటం కొనసాగించారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. ఈ సభలో నూతన కార్యదర్శిగా మూడవసారి చింతకాయల రామారావును ఎన్నుకున్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్, పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మాట్లాడుతూ దున్నేవానికి భూమి కావాలని సాగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీలది చరిత్ర కానీ ఆ చరిత్రను వక్రీకరించి బిజెపి కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ పాలకులను అంతమందించిన చరిత్ర మాదే మాదే అని గగ్గోలు పెడుతున్నారు. కానీ ఆనాడు జరిగిన పోరాటంలో బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు నైజాం నవాబులకు తొత్తులుగా ఉన్నారు. కానీ ఇప్పుడు అసలైన చరిత్ర మాదే అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పేద ప్రజలను నైజం నవాబు పాలకులు చిత్రహింసలు పెట్టినారు ఆ తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు పేద ప్రజలను ఐక్యం చేసి నైజాం రజాకారులను తరిమికొట్టిన కొట్టిన సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు మచ్చ వీరయ్య గంగవరపు శ్రీనివాసరావు లాంటి మహా గొప్ప నాయకులు ప్రాణాలను విడిచారు అని ఆయన అన్నారు కానీ ఇప్పుడు కూడా నైజాం నవాబు రజాకార్ల పొత్తులుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అదే విధానాలను అవలంబిస్తుందని వాటికి వ్యతిరేకంగా ఇప్పుడు జరుగుతున్న ఈ మహాసభలు రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు టిఎస్ కళ్యాణ్ పార్టీ మండల కమిటీ సభ్యులు మందడపు వెంకన్న రాయల శ్రీనివాసరావు కందిమల్ల తిరపతి వేల్పుల భద్రయ్య పెద్దమండవ శాఖ కార్యదర్శి.మాదారపు శ్రీనివాసరావు శాఖ సభ్యులు పాల్వాయి పాండురంగారావు మేడి రవి వత్సవాయి సైదులు తేజావత్ వెంకటేశ్వర్లు మరికంటి నరసింహారావు మొక్క సత్యనారాయణ జంగం వెంకట రాములు ముదుసు సరస్వతి సరోజినీ సీతయ్య గోపి అప్పయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్

గురుకుల విద్యాలయాల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా జేఏసీ పిలుపు మేరకు బుధవారం ఏన్కూరు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అద్దె భవనాలు, అరకొర సౌకర్యాలను పరిష్కరించాలని,. ఆ శాస్త్రీయమైన పాఠశాల పని వేళలను సవరించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవకాశాలు కల్పించాలని, అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుదర్శన్ రావు, వేమురాజు, సునీల్, శ్రీనివాస్, విశ్వేశ్వరరావు, లక్ష్మి విజయ్ కుమారి,,రజిని, జమున రాణి, చైతన్య,అనిల్, ధర్మ, తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**-ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికిన రాళ్ళబంజరు గ్రామ వాసులు**

**-ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సన్మానం**



కల్లూరు సూర్య మేజర్ న్యూస్

సెప్టెంబర్ 18 :

మండల పరిది రాళ్ళబంజరు గ్రామంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణపతి నవరాత్రుల సందర్బంగా, ఎమ్మెల్యే దంపతులు హాజరైనారు.తదనంతరం వారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించి భక్తులకు వారే భోజనాన్ని వడ్డించారు. కమిటి వారు ఆ దంపతులకు, కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ దేవి ప్రభాకర చౌదరి దంపతులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓకే గ్రామ పరిధిలో రెండు రోడ్డు ప్రమాదాలు

**- ఇరువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు.**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...


పెనుబల్లి మండలం లో ఓకే గ్రామ పరిధిలో జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ గ్రామానికి చెందిన బత్తుల సీతయ్య చంద్రుగొండ నుండి కల్లూరు వెళుతుండగా ఉప్పలచెలక వద్ద బైక్ జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితుడుని ఖమ్మం తరలించారు. తిరువూరు మండలం చిట్యాల గ్రామానికి చెందిన బండి నాగరాణి తన సోదరుడు ద్విచక్ర వాహనంపై అన్నపురెడ్డిపల్లి నుండి తిరువూరు పెడుతుండగా గౌరారం టోల్ ప్లాజా వద్ద స్పీడ్ బ్రేకర్ ని దాటే క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో వెనక కూర్చున్న మహిళ పండి నాగరాణికి గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గ్రహించిన స్థానికులు బాధితురాలని పెనుబల్లి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# కాసులకు కక్కుర్తి పడి..బురదలో పడిన రూపాయి కూడా కడుకొని తీసుకొనే సింగరేణి రెవిన్యూ కార్యాలయ వ్యవస్థ....

**-పొత్తులో భూమిని అక్రమం మార్గంలో పట్టా..**

**-హైకోర్టు స్టే ఇచ్చినా.. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన రెవెన్యూ అధికారులు.**

**-విలేకరుల ముందు గోడు వెళ్ళపోసుకున్న బాధితులు**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 18)మండలంలోని భాగ్యనగర్ తండకు వ్యక్తుల భూమిని కాసులు కుమ్మరిస్తే ఏ పనైనా అయిపోతుంది'అన్నట్లు ఉంది.సింగరేణిలో రెవెన్యూ కార్యాలయాల వ్యవస్థ.మండలంలోని ఓ వ్యవసాయ భూమి విషయమై,అన్నదమ్ముల మధ్య వివాదం నడుస్తుండగా హైకోర్టుకు వెళ్లిన సదరు వ్యక్తులకు హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది.అయినా హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ,కారేపల్లి రెవెన్యూ సిబ్బంది,సదరు భూమిని ఏకంగా 5 ఎకరాలకు అక్రమ పద్ధతిలో పట్టా చేసారు. వివరాల్లోకి వెళితే,సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన ఆలోతు బాలుకు పేరుపల్లి రెవెన్యూ పరిధిలోని అప్పాయిగూడెం మోరి దగ్గర ఇల్లందు రైల్వే ట్రాక్ పక్కన సర్వేనెంబర్ 56/ఉ/ 2 లో 5 ఎకరాల వ్యవసాయ పట్టా భూమి కలదు.అయితే,బాలు 2015వ సంవత్సరంలో తన ముగ్గురు కుమారులు చందా, రామచందర్,మోహన్ లకు భూమి వాటాల వారీగా పంపకం విషయమై ఒప్పంద కాగితం రాసి ఇచ్చాడు.వారి తండ్రి బాలు మృతి చెందడంతో, ఆయన భార్య ఆలోతు జీజా పేరుమీద పట్టా అయింది.అనంతరం వ్యవసాయ భూమి పంపక విషయాల్లో అన్నదమ్ముల మధ్య వివాదాలు చోటు చేసుకోవడంతో,రామచందర్ హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు 2021 వ సంవత్సరంలో స్టే ఆర్డర్ జారీ చేసింది.ఈ క్రమంలో.. చిన్న కుమారుడైన ఆలోతు మోహన్ తన తల్లి జీజాతో కింద 4 ఎకరాల భూమి ఆక్రమ పద్ధతిలో రాయించుకొని,సింగరేణి రెవెన్యూ కార్యాలయ అధికారులకు ముడుపులు,అప్పగించడంతో,రెవెన్యూ అధికారులు తమ అక్రమ బుద్ధిని బయటపెట్టి, కాసులకు కక్కుర్తి పడి,హైకోర్టు స్టే ఆర్డర్ను బేఖాతరు చేసినా,కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు లేకుండా,అక్రమ పద్ధతిలో 2024వ సంవత్సరం,మార్చి 14వ తేదీన ఆలోతు మోహన్ పేరు మీద అక్రమంగా పట్టాదారు పాస్ పుస్తకం చేయించారని.. బాధితులు విలేకరుల ముందు గోడు వెళ్ళపోసుకున్నారు. భూమి వివాదంలో కేసు హైదరాబాద్ హైకోర్టులో ఉన్నదని,హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని, అయినా ఎలా పట్టాదారు పాస్ పుస్తకం చేస్తారని..రెవెన్యూ అధికారులను అడిగితే.. మీకు దిక్కున్న కాడ చెప్పుకోపోండి అంటూ రెవెన్యూ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పైఉన్నతాధికారులు స్పందించి..తమకు న్యాయం చేయాలని,తమ భూమి తమకు ఇప్పించాలని..బాధితులు ఆలోతు అశోక్,ఆలోతు కిషోర్ వేడుకుంటున్నారు.

# మండల కేంద్రంలో వరద బాధితుల సహాయార్థం

**-కళాకారుల ఆటా, పాటలతో విరాళాల సేకరణ**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మున్నేరు వరద బాధితుల సహాయార్థం నిరుద్యోగ కళాకారులు విరాళాలు సేకరించారు.మండల కేంద్రంలో బుధవారం కళాకారులు ఆటా,పాటలతో సందడి చేస్తూ విరాళాల కోసం గజ్జె కట్టారు.మున్నేరు ముంపు బాధితుల బాధలు,గోడు ను వివరిస్తూ వారి వంతుగా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కళాకారుల సంఘం ప్రతినిధి పెద్దపాక విజయ్ మాట్లాడుతూ...మున్నేరు బాధితుల కోసం తాము గజ్జె కట్టి,ఆడి పాడి తమ వంతుగా వారికి అండగా నిలిచేందుకు నిరుద్యోగ కళాకారులు విరాళాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాతకోటి నరసింహారావు,పి.రాము. పుల్లారావు,పుల్లయ్య, గురవయ్య, నాగేశ్వం ౕరావు, లక్ష్మీకాంతం,లలిత, విజయ్,వంశీ,పేరాల నగేష్, నరసింహారావు, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి

ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్





ఏన్కూరు గురుకుల విద్యాలయాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికారి ఆర్. సాయినాథ్ సందర్శించారు. ఈ సందర్భం గా వంటగది, భోజనశాల, తరగతి గదులను, డార్మెంటరీ, పాఠశాల పరిసరాలను పరిశీలిం చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం ఎలా ఉంటుంది, రుచిగా ఉంటుందా లేదా,ప్రతిరోజు వంటకాలు ఏమేమి వండుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు . అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి పాఠశాల సమస్యలను వివరించారు. ప్రహరీ గోడ, భోజనశాల, డార్మెంటరీ, మూత్ర శాలలు, మరుగుదొడ్లు సరిపడా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ రమేష్, ఎం పి ఓ నారాయణస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ వార్డెన్ విశ్వేశ్వరరావు, ఏటీపీ సునీల్, వేము రాజు తదితరులు పాల్గొన్నారు.

# తోపుడు బండ్లు వితరణ



వైరా.సూర్యమేజర్ న్యూస్::-
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారం చేసుకుంటున్న నిరుపేద మహిళలు అయిన మాటూరు పేటకు చెందిన గుత్తికొండ వసంతకుమారి నిమ్మతోట జయమ్మలకు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీదుగా రాయితీతో కూడిన తోపుడుబండ్లను లయన్స్ ఐ హాస్పటల్ నందు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ జీవనాధి కోసం నిరుపేదలు అయినా మహిళలకు వ్యాపారం చేసుకునే నిమిత్తం అందించామని వివరించారు. గతంలో కూడా ఎంతో మందికి దాదాపు 20 కు పైగా తోపుడు బండ్లను అందించామని ఆయన తెలిపారు. సద్వినియోగం చేసుకోని వ్యాపార అభివృద్ధిలో కుటుంబం ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రుశ్యామబాబు వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ క్లబ్బు కోశాధికారి మరి కంటి రాంగోపాల్ దాస్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర రావుచింతూజు నాగేశ్వరరావు మేరంపూడి ప్రసాదరావు షేక్ జానీ ఉంద్రు అజయ్ బాబు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో క్లబ్ లులో ఏర్పాటు చేయాలి..

### -కారేపల్లి జూనియర్ కళాశాను తనిఖీ చేసిన డీఐఈవో



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 18)కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యూత్ టూరిజమ్ క్లబ్ లను ఏర్పాటు చేయాలని జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి రవిబాబు ఆదేశించారు. బుధవారం ఆయన కారే పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .కళాశాలలో రికార్డులు,ల్యాబ్‌లు, తరగతి గదులను పరిశీలించారు. ఈసందర్భంగా డీఐఈవో రవిబాబు విద్యా సంబందిత అంశాలపై అధ్యాపకులతో సమీక్షించారు.ఈఏపీసెట్, జేఈఈ, ఎన్ఈఈటీ తరగతులను నిర్వహించాలని సూచించారు.ఈసందర్భంగా తరగతి గదుల మరమ్మత్తుల విషయమై ప్రిన్సిపాల్ విజయ్‌కుమారి డీఐఈవో దృష్టికి తీసుకవచ్చారు.గదులు మరమ్మత్తులకు శాఖ పరంగా కృషిచేస్తానని డీఐఈవో తెలిపారు.

## కప్పల బంధం గ్రామంలో లడ్డూ వేలం పాటను దక్కించుకున్న భక్తుడు యాదాద్రి పవర్ ప్లాంట్ ఇ-ఇ దుర్గాప్రసాద్

### -కప్పల బంధం గ్రామంలో వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధి కప్పల బంధం గ్రామంలో వినాయక నిమజ్జన ఉత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి వారి నగర్ లో గణేష్ మండపం వద్ద లడ్డూ వేలం పాటను యాదాద్రి పవర్ ప్లాంట్ ఇ-ఇ దుర్గ ప్రసాద్ దక్కించుకున్నారు. అనంతరం గణేష్ నిమజ్జన శోభాయాత్రను మహిళా భక్తులు ,అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిన్రర్జీ ఆగ్రోస్ అధినేత కర్నాటి వెంకటరెడ్డి, గణేష్ మండపం ఉత్సవ కమిటీ నిర్వాహకులు తల్లపు రెడ్డి రత్నాలరెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ హనీమిరెడ్డి, జిల్లెళ్ళ కృష్ణారెడ్డి , జి భాస్కర్ రెడ్డి (రేషన్ డీలర్) కర్నాటి జయబాబురెడ్డి ,గ్రామ ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బిజెపి తీరు అప్రజాస్వామికం

## -రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్య

## -డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్, -కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



ఖమ్మం, (సూర్య బ్యూరో): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై బిజెపి అనుసరిస్తున్న తీరు అప్రజాస్వామికం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా బిజెపి శివసేన నాయకులు చేస్తున్న ప్రకటనలు హింసను ప్రేరేపించే విధంగా ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పాత బస్ స్టాండ్ సర్కిల్ నందు బి.జే.పి నాయకుల దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగిందని అన్నారు. ఒక ప్రజాస్వామిక వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ పై బిజెపి బెదిరింపులకు పాల్పడుతుందని అని అన్నారు. శివ సేన ఎంపి ఒకరు రాహుల్ గాంధీ నాలుక కోస్తే 11లక్షల రూపాయలు బహుమానం ఇస్తానని ప్రకటించగా బిజెపికి చెందిన మాజీ ఎమ్మెల్యే తర్విందర్ సింగ్ రాహుల్ గాంధీ నువు బయటికి వస్తే చంపేస్తామని మీ నానమ్మ ఇందిర గాంధీ కి పట్టిన గతే నీకు పడుతుందని బహిరంగంగా ప్రకటించారని అన్నారు. ఇంత బహిర్గత వ్యాఖ్యలు చేసినా ప్రధాని మోడీ కానీ హోం శాఖ మంత్రి అమిత్ షా గాని ఈ విషయంలో కనీసం స్పందించకపోవడం బిజెపి హింసా రాజకీయల గుట్టు రట్టు అయిందని విమర్శించారు. బిజెపి తీరు మారక పోతే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాహుల్ గాంధీ కి అండగా ఉండి బిజెపి అహింసా, అప్రజాస్వామిక విధానాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. మోడీకి, అమిత్ షా కు రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే వ్యవస్థలను సజావుగా నడపాలని రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన నాయకులపై చర్యలు తీసుకొని పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు అనంతరం మాజీ ఎమ్మెల్సీ,టి.పి.సి.సి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ బి.జే.పికి చెందిన కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు రాహుల్ గాంధీ అతిపెద్ద టెర్రరిస్టు అని అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రజాస్వామ్య వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాహుల్ గాంధీ వెనుకాడరని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, మైనారిటీ, ఓ.బి.సి,కిసాన్,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, నగర కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, పల్లెబోయిన భారతిచంద్రం, ముదుమంతల గంగరాజు యాదవ్, గజ్జెల్లి వెంకన్న ఎం.డి వై పాషా,షేక్ అబ్బాస్ భేగ్, బాణాల లక్ష్మణ్, అనిల్,ఏలూరి అనిల్, దొడ్డా ప్రవీణ్, జహీర్ భాయ్, సంపటం నరసింహారావు,కొట్టెముక్కల నాగేశ్వరరావు,జాని, గడ్డికొప్పుల ఆనంద్ రావు, గజ్జి సూర్యనారాయణ, కమతం రామక్రిష్ణ, బదేమియా, నూకారపు వేంకటేశ్వరరావు, గద్దం వెంకటయ్య, మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, కందుల శ్రీను, అంజనికుమార్, నాగరాజ్,ఫరీద్ ఖాద్రి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జెర్రిపోతుల పెద్ద రోశయ్య మృతికి సిపిఐ(ఎం) ఘనమైన నివాళులు



వైరాసూర్యమేజర్ న్యూస్::
సిపిఐ(ఎం) వైరా రూరల్ మండల కార్యదర్శివర్గ సభ్యులు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా మండలం అధ్యక్షురాలు జెర్రిపోతుల పుష్పరాజ్యం భర్త సిఐటియు నాయకులు జెర్రిపోతుల పెద్ద రోశయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మృతుని భార్య జెర్రిపోతుల పుష్పరాజ్యం ఐద్వా వైరా రూరల్ మండలం అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. ఇద్దరు కుమారులు ప్రవీణ్, వినోద్ సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులుగా పనిచేస్తున్నారు. బుధవారం వైరా మండలం కొండకొడిమ గ్రామంలో జెర్రిపోతుల రోశయ్య దేశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు జెర్రిపోతుల పెద్ద రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సిపిఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, నాయకులు తాళ్లూరి నాగేశ్వరరావు, దొంతెబోయిన గంటమ్మ యనమద్ది రామకృష్ణ, అచ్చారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హమాలి కార్మిక సంఘం నాయకులు, బంధువులు, స్నేహితులు తదితరులు నివాళులు అర్పించారు

## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి:- మున్సిపల్ కమిషనర్ వేణు



వైరాసూర్యమేజర్ న్యూస్::-
వైరా మున్సిపాలిటీలో పర్యావరణాన్ని పరిరక్షించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వేణు కోరారు.
ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ర్యాలీ చేపట్టారు స్వచ్ఛభారత్ ను ప్రతి ఒక్కరూ పాటించాలని మున్సిపల్ అధికారులు సిబ్బంది చే కమిషనర్ వేణు ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు పర్యావరణాన్ని పరిరక్షించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు స్వచ్ఛ భారత్ ద్వారా గాంధీజీ కన్న కలలను నిజం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవ చేయాలని కోరారు నిరంతరం పట్టణ ప్రజలు పర్యావరణాన్ని పరిరక్షించి వాయు కాలుష్యాన్ని నివారించాలని కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది స్వచ్ఛభారత్ ను విజయవంతం చేయా లని ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

## – జేవిఆర్ ఓసిలో హెడ్ ఓవర్ మెన్‌లు బిఎంఎస్‌లో చేరిక

## – ఏబికేఎంఎస్ కార్యదర్శి మాధవనాయక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ ఓసిలో బిఎంఎస్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి, జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో ముఖ్య అతిధిగా ఏబికేఎంఎస్ కార్యదర్శి జెబిసిసిఐ, సిపిఆర్ఎంఎస్ –ఎన్ఈ ట్రస్టు బోర్డు సభ్యులు పి.మాధవ నాయక్ హాజరై మాట్లాడారు. సిఎంపిఎఫ్ నిధులు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలో పెట్టుబడి పెట్టారని, ఆ సంస్థ దివాళ తీస్తుందని కాగ్ సంస్థ హెచ్చరించిన, సీఎం పిఎఫ్ ఉన్నత అధికారులు నిర్లక్ష్యం వలన రూ.728 కోట్ల పెన్షన్ ఫండ్ నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ విషయాన్ని బిఎంఎస్ అఖిల్ భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ పెన్షనర్స్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మండా రమాకాంత్ హైదరాబాద్ హైకోర్టులో పిటిషన్ వేసి వివరించారని తెలిపారు. డిహెచ్ఎఫ్ఎల్ సంస్థ నుండి కార్మికుల సొమ్ము రికవరీ చేయాలని న్యాయస్థానాలను కోరడం జరిగిందని తెలిపారు. గౌరవ న్యాయస్థానము కోల్ సెక్రెటరీ, సీఎం పీఎఫ్ కమిషనర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌లను కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఈ నెల 5 న నోటీసులు జారీ చేసిందన్నారు. బిఎంఎస్ రాజకీయాలకతీతంగా కార్మికుల కోసం నిరంతరం పరితపిస్తూ హక్కుల కోసం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్మికులు ఐఎన్టీయూసీని గెలిపించారని, కానీ ఆ యూనియన్ వైఫల్యం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో , జెన్కో నుండి సింగరేణికి రావలసిన బకాయిలు గుట్టలు గుట్టలుగా పేర్కొంటూ రూ.33 వేల కోట్లకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటివరకు సింగరేణి వాస్తవ లాభాల ప్రకటన జరగలేదంటే గెలిచిన సంఘాల అసమర్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికుల వాటా లాభాలను వెంటనే ప్రకటించి కార్మికుల





ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. బీఎంఎస్ నిస్వార్థంగా రాజకీయాలకతీతంగా పోరాట పటిమను గుర్తించి ముగ్గురు ఓవర్ మెన్‌లు బి.శ్రీనివాస, ఎం.సురేష్, ఎం.రాజేష్ బిఎంఎస్‌లో చేరారు. వారికి పి.మాధవ నాయక్ కండువా చేసి యూనియన్‌లో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ వినయ్, యూనియన్ కొత్తగూడెం ఏరియా సెక్రటరీ నాగ ప్రసాద్, కార్పొరేట్ జాయింట్ సెక్రెటరీ ఠాగూర్, అల్లి ప్రకాష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ మల్లారెడ్డి, ఎంవి.చారి, అయిత రవి, శ్రావణ్, వెంకటేశ్వర్లు, ఇనుపనూరి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి బిఎంఎస్ సింగరేణి కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ తదితరులు పాల్గొన్నారు.

---

# డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సౌజన్యంతో సైకిళ్లు పంపిణి

## – జూలూరుపాడు ఉన్నత పాఠశాల బాలికలకు అందజేత

## – డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ సేవలను కొనియాడిన ఉపాధ్యాయులు

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బాలికలకు డిస్ట్రిక్ట్ ఎన్నారై ఫౌండేషన్ చేయూతతో సైకిళ్లను అందచేసారు. బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.దూర ప్రాంతం నుంచి చదువుకునేందుకు పాఠశాలకు వచ్చి ఉత్తమ మార్కులు సాధించిన 10 మంది బాలికలను ఎంపిక చేసి సైకిళ్ల ను అందచేసారు.బాలికలకు సైకిళ్లను అందజేసే కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతానికి చెందిన పూర్వ విద్యార్థులు వివిధ దేశాల్లో ఉద్యోగాలు,వ్యాపార దిగ్గజలుగా స్థిరపడి గొప్ప స్థానాల్లో కొనసాగుతున్నారని తెలిపారు.తమను ఈ స్థాయికి తెచ్చి గుర్తింపునిచ్చిన తమ ప్రాంతానికి సేవ చెయ్యాలని సంకల్పించి డిస్ట్రిక్ట్ ఎన్నారై ఫౌండేషన్ ను స్థాపించి అనేక సామజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.తమ పాఠశాల ఉపాధ్యాయురాలు శాంతా కుమారి సూచన మేరకు ఎన్నారై ఫౌండేషన్ వారిని సంప్రదించి దూర ప్రాంతం నుంచి పాఠశాలకు విచ్చిన విధ్యానభ్యసించేందుకు వస్తున్న బాలికల కు చేయూత నివ్వాలని కోరడం జరిగిందన్నారు.తాము అడిగిన వెంటనే డిస్టిక్ ఎన్నారై కన్వీనర్ బండి నాగేశ్వరరావు స్పందించి సహాయం చేస్తామని హామీ ఇచ్చారాని తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు రవి దేవిశెట్టి ఆర్థిక సహాయంతో సుమారు రూ. 60 వేల విలువ చేసే 10 సైకిళ్లను ఏర్పాటు చేసారని, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన దూర ప్రాంత బాలికలకు అందచేయడం జరిగిందన్నారు.బాలికలకు సైకిళ్లను అందచేసిన డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కన్వీనర్,సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఉపాధ్యాయురాలు శాంతకుమారి మాట్లాడుతూ దూర ప్రాంత బాలికలు ఎదుర్కొంటున్న సమస్యను తెలిపిన వెంటనే






మేము సైతం సమాజ సేవ కు అంటూ ముందుకొచ్చిన డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నారై ఫౌండేషన్ సేవలు స్ఫూర్తి దాయకమని,ఫాండేషన్ 102 స్నాతకోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల 10 మంది బాలికల లకు 10 సైకిళ్ళు దేవిశెట్టి రవి అందించారని, నేను నా దేశం అన్న స్ఫూర్తితొ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామీశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమా, కే.లలిత, పి.రామనాథం, జీవిఆర్ ప్రసాద్, పటేల్ కృష్ణ, సునీత, శకుంతల, ప్రతాప్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మండల కార్యదర్శి భానోత్ ధర్మ, బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొల్లు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# తాళ్లూరి హనుమయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

## – 50 కేజీల బియ్యం, నగదును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన తాళ్లూరి హనుమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్,పాపిన్ని జనార్ధన్,రామిశెట్టి రాంబాబు హనుమయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీలు బియ్యం, కొంత నగదును అందచేసారు. ఈ కార్యక్రమంలొ ధర్మ రాజుల శంకరయ్య, తాళ్లూరి అచ్చయ్య, తాళ్లూరి వీరయ్య, గుమ్మడి వెంకటేశ్వర్లు, షేక్ సుభాని, పాపిన్ని గోపాలరావు, ధర్మరాజుల రాఘవలు, బలుగూరి నరసింహారావు, పాపిన్ని మధుకిరణ్, నాగేశ్వరరావు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ ఇటుకల ఉద్యమం

## – ఎకో బ్రిక్స్ తయారీతో పర్యావరణాన్ని కాపాడుకుందాం

## – ఎంపీఓ వెంకటేశ్వరరావు



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)** ప్లాస్టిక్ కాలుష్యం అనేది మన సమాజాన్ని పీడిస్తున్న అత్యంత హానికరమైన కాలుష్య రకాల్లో ఒకటని ప్లాస్టిక్‌లను సరిగ్గా పార వేయకపోవడం దానిని మరింత తీవ్రతరం చేస్తోందని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఏకో బ్రిక్స్ తయారీని పరిశీలించి ఎకో బ్రిక్స్ ఉపయోగాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వ్యర్థ ప్లాస్టిక్ బాటిల్లను ఉపయోగించి దానిలో ప్లాస్టిక్ వ్యర్థాలను కూర్చుతూ ఎకో బ్రిక్స్ తయారు చేస్తున్నట్లుగా తెలిపారు. వీటిని బిల్డింగ్ బ్లాక్‌లు, నిర్మాణాలకు ఉపయోగించవచ్చన్నారు. తద్వారా సీసాలు చెత్తాచెదారం నుండి తగ్గుతాయని ఈ కార్యక్రమంలో భాగంగా జానంపేట గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికుల సహాయంతో 100 బాటిళ్లలో ప్లాస్టిక్ వ్యర్థాలను నింపారన్నారు. గ్రామంలోని దాదాపు 30 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను పర్యావరణ ఇటుకలను రూపొందించడానికి అన్ని గ్రామ పంచాయతీలలో ఎక్కువ బ్రిక్స్ తయారు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు రహీం, జైపాల్ రెడ్డి, ఆదినారాయణ, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన యాత్ర



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని పడమటి నరసాపురం గ్రామంలో వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కృష్ణ యూత్ కమిటీ ఆధ్వర్యంలో యాదవ వీధిలో గణేష్ నవరాత్రి వేడుకలను నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి విఘ్నేశ్వరుని కొలుచుకున్నారు. మండల ప్రజలు పాడిపంటలతో ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగ దేవేందర్ కుమార్, గఫార్, కేశబోయిన నాగరాజు, పాముల ముక్తేశ్వరరావు, వేణు, సతీష్, ఉదయ్ కిరణ్, ఉగ్గం అబినాష్, కిలారి హనుమంతు, కేశబోయిన లింగయ్య, బడుగు నరేష్, యలబాక గిరీష్, రాజబోయిన రఘు, రాజబోయిన సిద్దు, పాముల నాగయ్య, గాలి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో క్యాబ్ ప్రైవేటు మోటార్స్ డ్రైవర్స్, వర్కర్స్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 22,23 తేదీల్లో జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగే ఏఐటియూసి అనుబంధ రాష్ట్ర ఆటో క్యాబ్, ప్రైవేటు మోటార్స్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రథం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, నజీర్ అహ్మద్ లు పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతాన్ని కోరుతూ బుధవారం కొత్త బస్టాండ్ అవుట్ గేట్ ఆటో వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. జీపు జాతా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం కల్పించడం ద్వారా ఆటోకార్మికులు బ్రతుకులు తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్లాయని తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా క్యాబ్, ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయకపోవడం అన్యాయమని, వెంటనే ఆ నిధులను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గ్రేటర్ హైదరాబాద్లో 20 వేల కొత్త ఆటోలకు పర్మీషన్లు ఇవ్వాలని, 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలన్నారు. అన్ని రంగాల్లో పనిచేసే కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకునే ప్రభుత్వం



ఆటో కార్మికులను విస్మరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ మహాసభ వేదికగా ప్రభుత్వానికి కార్మికుల సమస్యలను వివరించేందుకు పెద్ద ఎత్తున కార్మికులు కదిలి రావాలని కోరారు. అనంతరం జగదాంబ సెంటర్ అడ్డా, పాత బస్టాండ్ అడ్డా, కొత్త బస్టాండ్ అడ్డాలో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సమితి సబ్యులు దాసరి రాజారామ్,ఎఐటియుసి ఆటో వర్కర్స్ యునీయన్ జిల్లా కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, ఎఐటియుసి డివిజన్ అద్యక్షులు జంగంపల్లి మోజెస్, హమాలి వర్కర్స్ యునియన్ బైరవేని సదానందం,డిహెచ్పిఎస్ నాయకులు చాట్ల గణపతి,రాంమూర్తి, గాంధీ, ఆటో వర్కర్స్ యునియన్ ఇల్లందు నాయకురాలు కొండపల్లి మదారమ్మ ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### సిపిఐ రాష్ట్ర అగ్ర నేతలడిమాండ్.

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సిపిఐ అగ్ర నేతలు డిమాండ్ చేశారు.నాటి దొరలు, దేశముఖ్ లు, రజాకారుల మూకలను తరిమికొట్టి తెలంగాణకు విముక్తి కలిగించింది కమ్యూనిస్టులేనని, అదే స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నేటి పాలకులను తరిమికొట్టాల్సిన అవసరం ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ రాష్ట్ర అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ,సిపిఐ రాష్ట్ర సమితి కె సారయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపూరి బ్రహ్మం, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్లు పిలుపునిచ్చారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో స్వర్గీయ మనుబోతుల కొమరయ్య విగ్రహం వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. తొలుత కొమరయ్య విగ్రహనికి సిపిఐ అగ్ర నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎంతో ఉందని, భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా రైతుల సమస్యల గురించి, రజాకారుల రాజకీయ పాలనను అంతమొందించడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకోవడం, ఉత్సవాలకు సిద్ధం కావడం



హాస్యాస్పదంగా ఉందన్నారు. పదిలక్షల ఎకరాల భూమిని ఈ పేదలకు పంచిన ఘనత సిపిఐ కే దక్కుతుందని తెలిపారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వేంకటేశ్వర్లు కొమరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ ,బ్రాంచ్ సహయ కార్యదర్శులు గడదాసు నాగేశ్వరరావు ,కొంగర వేంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్,టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, కొరిమి సుందర్, సంజీవ చారి, యుగేందర్, మంచాల వేంకటేశ్వర్లు, జయరాజ్, బొల్లేద్దుల శ్రీనివాస్,చాట్ల గణపతి, నూనె శ్రీనివాస్, దాట్ల వేంకటేశ్వర్లు,షేక్ వలి, బైరవేని సదానందం, రామమూర్తి, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి,కామరాజు, బొల్లి కొమరయ్య, చిక్కాశ్రీనివాస్,బంటు యాదగిరి, వడ్ల శ్రీనివాస్, దాట్ల శ్రీకాంత్,హుస్సేన్,జగదీష్, సర్వర్, బానోత్ బాలాజీ, భూషనమ్, గుగులోత్ చంద్రకళ, శామలా దేవి, సూజాత, కనకతార తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) - సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ బుధవారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావును కలిశారు. కిష్టారం ఓసి లో సరియైన మాన్ పవర్ లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని వివిధ డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ను సర్దుబాటు చేయాలని కోరారు. ఓసిలో కంపెనీ మిషనరీని కొనుగోలు చేయాలని కోరారు. సర్ఫేస్ క్రషర్ హాల్ రోడ్డును మరమ్మత్తులు చేపించాలని కోరారు. ఉద్యోగుల సౌకర్యార్థం క్యాంటీన్, రెస్ట్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.ఉద్యోగులకు ప్లేడేలు పెంచాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు పై విషయాలపై సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని



హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, రామారావు (ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్.ఓ.సి), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్. - సిహెచ్పి), మురళి, రమేష్, గోపి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మేదరి కులస్తులను ఎస్టీలుగా గుర్తించాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** మేదరి కులస్తులను ప్రభుత్వం ఎస్టీలుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు యనమనగండ్ల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమను ఎస్టీలుగా గుర్తించి సబ్సిడీ ద్వారా నాణ్యమైన వెదురును అందించాలని రుణ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వాసం నాగేశ్వరరావు, వాసం సమ్మయ్య, వాసం శివ, వాసం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడలు

### విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలి

### విజేతలకు బహుమతులు అందించిన ఎస్సై రాజ్ కుమార్





**పినపాక,సూర్య (మేజర్న్యూస్)-** మండలపరిధిలోని జానంపేట జడ్పిఎస్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలు భుధవారం ముగిసాయి.ఈ ముగింపు కార్యక్రమంలో ఈ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ హాజరైయ్యారు. గత రెండు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన సందర్శించి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ, క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యానికి పాటుపడాలన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. క్రీడా మైదానాలను ప్రతి ఒక్కరూ దేవాలయంగా భావించాలని క్రీడా మైదానాలను చెడు వ్యసనాలకు ఉపయోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరాస్వామి, జానంపేట ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, పిటి రాములమ్మ, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పీటీలు ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్, ముళ్ళపూడి ప్రకాశం, ఆవల సునీల్, జర్పుల రాము, అద్దె లక్ష్మణ్, కబ్బాక రమేష్, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 19, సెప్టెంబర్ 2024

# ట్రాక్టర్ బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం శివారులో ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడిన ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాటి నాగేశ్వరరావు వెంకటాపురం వెళ్లే దారిలో ఉన్న చేనును దున్నేందుకు ట్రాక్టర్లో వెళుతున్న క్రమంలో మూలమలుపు వద్ద ఎదురుగా ఎద్దులు రావడంతో సడన్ బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. చేను పనుల నిమిత్తం వెళ్లే నలుగురు ట్రాక్టర్ పై ఉండగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి.

# పిడియస్‌యూ 50 వసంతాల సభను జయప్రదం చేయాలి




**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభకు విద్యార్థులు తరలిరావాలని పిడియస్‌యూ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ పిలుపునిచ్చారు. గుండాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పి డి యస్ యూ 50 వసంతాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి నాయకత్వంలో గుప్పెడు మంది విద్యార్థులతో ఏర్పడిన పిడిఎస్యు జార్జిరెడ్డి అమరత్వం పొందిన తర్వాత జంపాల ప్రసాద్ నేతృత్వంలో రాష్ట్రంలో జార్జి రెడ్డి స్ఫూర్తితో కొనసాగుతున్న ఒకే భావజాలం కలిగిన సంఘాలను ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల విప్లవ విత్తనాలను చల్లి పి డి యస్ యూ సంఘాన్ని విస్తృత పరిచాడు అని వారు తెలిపారు. నాటి నుండి పి డి యస్ యూ అసమాన త్యాగాలతోని అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పీడిత తాడిత విద్యార్థుల హక్కుల కోసం కొట్లాడుతూ ముందుకు పోతుందని అన్నారు.పి డి యస్ యూ ఆవిర్భావం నాటి నుండి విద్యార్థుల హక్కుల కోసం, దోపిడీ పీడన లేని సమ సమాజం కై పోరాడుతూ ఆశ్రీత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతుందని ఈ క్రమంలోని అనేకమంది విద్యార్థి రత్నాలను కోల్పోయినా వారి ఆశలను కొనసాగించడం కోసం తెలుగు రాష్ట్రాల విద్యార్థులు బిడి పిడికిలి జెండాను తమ భుజస్కందాలపై మోస్తూ ఉద్యమాలను ఉధృతంగా నిర్వహిస్తున్నారు అని తెలిపారు. నేటి పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలను పి డి యస్ యూ నిర్వహించిందని తెలిపారు. ఈ నెల 30న జరిగే 50 వసంతాల సభను విజయవంతం చేయాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం పిడిఎస్యు నాయకులు హేమంత్, రవి, నరేష్, సఫియా, అఖిల, హర్షశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ సెంటర్ గణేష్ మండపంలో భారీ అన్నదానం..

### పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ తాటి





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** గత 11 రోజులుగా బాలాజీ టాకీస్ సెంటర్లో భక్తులచే పూజల అందుకుంటున్న గణేష్ మండపంలో బుధవారం గణేష్ మండపం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని గణేష్ మహారాజ్‌కి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ గణనాధుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రజా లోకానికి ఎటువంటి అవాంతరాలు సంభవించకుండా ప్రజానీకం అంత క్షేమంగా ఉండాలని ఆయన స్వామిని ప్రార్థించారు. అంతేకాకుండా స్వామి నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని ఆయన భక్తులను కోరారు. ఈ దిశలోనే అన్న ప్రసాదముల కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. అనంతనం ఘనంగా నిమజ్జన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చవ్వా వెంకట్, గుర్రం నాగబాబు– కళ్యాణి దంపతులు, కోటి, చిరంజీవి, బహుదూర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

# సింగరేణీయులకు 15 రోజుల్లో లాభాల వాటా చెల్లింపు

### ఐఎన్‌టియుసి నేతలు ఆల్బర్ట్, పీతాంబరం, ఎండి.రజాక్




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు 15 రోజుల్లో లాభాల వాటా చెల్లించేందుకు యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని సింగరేణి కోల్‌మైన్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) కేంద్ర కమిటీ సభ్యులు ఆల్బర్ట్, కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్ ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్, పీతాంబరంలు పేర్కొన్నారు. బుధవారం ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి త్యాగరాజన్‌లు ఇప్పటికే యాజమాన్యంతో చర్చించి అంగీకరింపచేయడం జరిగిందన్నారు. అంతేకాక ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కులు కూడా యాజమాన్యాన్ని లాభాల బోనస్‌ను చెల్లించే విషయంపై సూచించడంతో అందుకు యాజమాన్యం సిద్ధమైందన్నారు. సింగరేణి యాజమాన్యంపై ప్రాంతీయ గుర్తింపు సంఘంగా ఉన్న ఐఎన్‌టియుసి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి కానీ రాజకీయ ఒత్తిళ్ళు చేయడం లేదని స్పష్టం చేశారు. కార్మికవర్గానికి యాజమాన్యం సంస్థ నియమ నిబంధనల ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా సంస్థ నిబంధనలకు లోబడి నడుస్తుందని, ఈ మేరకు గతంలో ఏనాడో కట్టిన సింగరేణి కార్మికుల క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకోవడంతో కోట్లాది రూపాయాలు వెచ్చించి, నూతన క్వాటర్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఏదిఏమైనా గత ఆర్థిక సంవత్సరం సింగరేణియులకు చెల్లించిన లాభాల వాటాను పెంచి 15 రోజుల్లో చెల్లించేందుకు అంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు అభిషేక్, మహేష్, నాగిరెడ్డి, ఎం.శ్రీను. ఎస్‌కె.గౌస్, కొమరయ్య, పోచం శ్రీను, భీముడు, బి.రాజేశ్వరరావు, ఐలయ్య, బిక్కులాల్, జి.బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు సమాన వేతనం చెల్లించాలి

### అసంఘటితరంగ కార్మికులకు చట్టబద్ధహక్కులు కల్పించాలి

### మోడి ప్రభుత్వ 4 లేబర్ కోడెల రద్దు రద్దు చేయాలి

### ఈ నెల 30న చలో హైదరాబాదుకు బారి సంఖ్యలో తరలండి

### ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందని కార్మికవర్గం మనుగడకు అత్యంత ప్రమాదకరంగా ఉండి కార్పొరేట్ సంస్థలు యజమానులు కార్మికుల శ్రమను ఇష్టారాజ్యంగా దోచుకునేందుకు తోడ్పడుతున్న నాలుగు లేబర్ కోడులను రద్దుచేయాలని, ప్రశ్నించే అవకాశం లేకుండా నోళ్ళు మూయించి నేరచట్టాలను వ్యతిరేకించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన వేతనం, లేబర్ కోళ్ల రద్దు, అసంఘటిత కార్మికుల సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డులకై ఈ నెల 30న హైదరాబాదులో జరిగే ధర్నాన జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం రైటర్‌బస్తీలోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకుడు వీరమల్ల సురేష్ అధ్యక్షతన జరిగిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు ఐఎఫ్టియుల ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటితరంగ కార్మికుల సమస్యలపై, బొగ్గుబావుల అమ్మకాలకు వ్యతిరేకంగా, కాంట్రాక్టు కార్మికులకు బోనసు, హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐక్యంగా ఆందోళనకు నిర్ణయం చేసుకున్నట్లుగా ఆయన వివరించారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈ నెల 19న ఖమ్మంలో ప్రాంతీయ సదస్సు జరగనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఖమ్మంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్ అర్బన్, రూరల్, సూర్యాపేట జిల్లాలో నుండి కార్మికుల పాల్గొంటారని ఆయన వివరించారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని సింగరేణి, కాంట్రాక్టు, హమాలి, భవన నిర్మాణ, మోటార్, ఆటో తదితర అన్ని రంగాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రావూరి ఉపేందర్ రావు, గట్టయ్య, సంజీవరావు, కాపు కృష్ణ, రమేష్, శ్రీనివాస్, మంచ నర్సింగ్, గోపాలరావు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# రెస్క్యూ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ చేయించొద్దు

### ఏరియా జిఎంను కోరిన ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా పరిధిలో ఉన్న రెస్క్యూ స్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగులు, రెస్క్యూ మెంబర్స్ లను వారు నివాసం ఉంటున్న క్వార్టర్స్ ను ఖాళీ చేయించొద్దని ఐ ఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు.ఈ విషయమై కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజును కలిసి సమస్యను వివరించారు. కార్మికులు చాలా బాధపడుతున్నారని, వారు గత 25–30 సం" నుండి రెస్క్యూస్టేషన్ క్వార్టర్స్‌లలో ఉంటూ, సింగరేణి కంపెనీ, ప్రజలకు సంబంధించిన అత్యవసర సమయాల్లో రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొని సింగరేణి సంస్థ ,ప్రైవేట్ సంస్థ ఆస్తులను, ఎంతోమంది ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ మధ్యకాలంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వారి కార్యాలయం నూతన బిల్డింగ్‌ను రెస్క్యూ స్టేషన్ ఆవరణలో నిర్మించడం జరిగిందని, కానీ ఇప్పుడు రెస్క్యూ స్టేషన్‌లో ఉన్న క్వార్టర్స్ ను తీసుకుంటారని తెలిసినప్పటి నుండి వారు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పుడు వారుంటున్న క్వార్టర్స్ ను ఖాళీచేయిస్తే వేరొక క్వార్టర్స్ కు పోవడం చాలా ఖర్చుతో కూడుకున్న పని, ఇక్కడ ప్రశాంతంగా ఉంటూ వారు విధులను సక్రమంగా నిర్వహిస్తూ కంపెనీ ఉత్పత్తి– ఉత్పాదనలో పాలుపంచుకుంటూ కంపెనీ అభివృద్ధి కి తోడ్పడతారని తెలిపారు.సహృదయంతో వారి క్వార్టర్స్ ను ఖాళీ చేయించకుండా వారిని అక్కడే ఉండేటట్లు, చూడాలని ఏరియా జియంను కోరారు. సానుకూలంగా స్పందించిన జిఎం రెస్క్యూ మెంబర్స్‌కి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రజాక్ తెలిపారు.

సూర్య
www.suryaa.com



# 50 వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** భారత విద్యార్థి ఉద్యమాలకు పిడిఎస్‌యు. దిక్సూచిలా నిలిచిందని, 50 ఏళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన ,సమసమాజ స్థాపనే ధ్యేయంగా పిడిఎస్‌యు పోరాడిందని పి.డి.ఎస్.యు. జిల్లా కార్యదర్శి కార్యదర్శి కాంపాటి పృథ్వీ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో పిడిఎస్‌యు. 50 వసంతాల స్వర్ణోత్సవాల సందర్భంగా ముద్రించిన గోడ పత్రికలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించి, మాట్లాడారు. పిడియస్‌యూ ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలో 50 ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని




కలిగిస్తూ పిడిఎస్‌యు. పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే పిడియస్‌యూ 50 వసంతాల సభకు విద్యార్థులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్‌యూ జిల్లా నాయకులుబి.సాయి,ఈసం ప్రణీత్ రాజ్ ,హరీష్ సంతోష్,సంధ్య, శ్రావణి,నిరోష తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె విజయలక్ష్మి పేర్కొన్నారు. పోషణ మాసంలో భాగంగా పట్టణంలోని వడ్డెరబజార్‌లో గల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు సామూహిక అన్నప్రసాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన అనంతరం మాట్లాడారు. ఈ క్రమంలో పోషకాహార లోపం వలన వచ్చు వ్యాధుల గురించి వివరించారు. పిల్లలకు తప్పనిసరిగా 6 నెలల వరకూ తల్లిపాలు ఇవ్వాలని, 7వ నెల నుండి తల్లిపాలతో పాటు అదనపు ఆహారం పెట్టాలని తెలిపారు. ఎత్తుకు తగ్గ బరువు లేని ఐదుగురు పిల్లలను గుర్తించిన సూపర్‌వైజర్ వారికి బాలామృతం+ ఇచ్చారు. మనకు



అందుబాటులో ఉండే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి, హెచ్‌వి పి దుర్గ, హెల్త్ ఎడ్యుకేటర్ పి బేబి, ఎఎన్ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్ జి సరస్వతి, ఆశా కార్యకర్త పావని, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడు బొడ్రాయి సెంటర్ గణనాథుని నిమజ్జనం

### మహాన్నదాన కార్యక్రమాలు

**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మర్కోడు బొడ్రాయి సెంటర్లో కొలువు తీరిన మహా గణనాథుని నిమర్జనం సందర్భంగా బుధవారం అనుమోల వెంకటేశ్వరరావు మంజుల దంపతులు, తాళ్లపల్లి గణేష్ కల్పన దంపతులు, వెలిశాల రామ్మూర్తి పద్మ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ మహాగణపతి లడ్డూ ప్రసాదాన్ని వేలంపాటలో స్థానికులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ స్వప్న దంపతులు రూ 22 వేలకు కైవశం చేసుకోవడం జరిగింది. స్వామి వారి కలశాన్ని తాళ్లపల్లి నవీన్ గౌడ్ సునీత దంపతులు రూ 10వేల 500లకు కైవసం చేసుకోగా వారిరువురి దంపతులకు గణేష్ ఉత్సవ కమిటీ స్వామి వారి లడ్డు అలాగే కలశాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వేలంపాటలో లడ్డూని కైవసం చేసుకున్న తాళ్లపల్లి శేఖర్ అలాగే తాళ్లపల్లి నవీన్ మాట్లాడుతూ 11 రోజులపాటు విశేష పూజలు అందుకున్నటువంటి లడ్డును అలాగే కలశాన్ని కైవశం చేసుకునే భాగ్యం కలగటం అదృష్టమన్నారు. గణేష్ ని నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సహకరించిన గ్రామ పెద్దలు అలాగే యువత యువతకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ



నవరాత్రుల్లో నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినటువంటి గ్రామ పెద్దలందరికీ గణనాధుని ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. అనంతరం స్వామివారి విగ్రహ మూర్తిని గ్రామపరవీధుల్లో శోభాయాత్రగా డప్పు వాయిద్యాల నడుమ తీసుకువెళ్లి ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్లపల్లి రామ్మూర్తి, బూర్గ రాంబాబు, తాళ్లపల్లి నాగేశ్వరరావు, తాటికొండ వెంకటాచారి, తాళ్లపల్లి వెంకన్న, యాసారపు సతీష్, రణం మల్లికార్జున్, కార్తీక్, అంజయ్య, శ్రీనివాస చారి, కాసబోయిన వెంకటేశ్వర్లు, శ్రావణ్, శేఖర్, సతీష్, రవి, చిరంజీవి, నవజీవన్, వెంకట కృష్ణంరాజు, కనకాచారి, రాము, పాల్గొన్నారు.

## గంగాధర మంగమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ దారా

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వార్త రిపోర్టర్ గంగాధర్ శ్రీనివాసరావు మాతృమూర్తి దశదిన కార్యక్రమం బుధవారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ వైస్ ఎంపీపీ, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, దారా మల్లికార్జునరావు పాల్గొని మంగమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకన్న, కృష్ణయ్య (కృష్ణానర్సరీ)



కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, ఎస్సీ సెల్ బాధ్యులు కందుల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు



### అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

### అన్ ఫిట్ చేయిస్తామని అక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే రూ 10 వేల నజరానా

### నాణ్యత పాటించని అధికారులు, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలు

### విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ స్పష్టీకరణ

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)– సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు.ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు వారికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్‌శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ను నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు.అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియ ను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయి, వీటి నాణ్యతపైన కూడా విజిలెన్స్ నిఘాను పెట్టాలని సీఎండీ ఆదేశించారు. కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

#### పకడ్బందీగా ఎక్స్ టర్నల్ పరీక్షల నిర్వహణ.. ఫలితాల విడుదల...

సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇందులో 272 ఎక్స్ టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.

#### సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరామ్ చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

